ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 15, జులై 2023 16 పేజీలు

# డ్రాఫ్ట్ ఓటరు జాబితా రూపకల్పన పకడ్బందీగా చేయాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్




16లో...

## ఐటీసీ పీఎస్‌పీడీ 8వ ప్లాంట్ విస్తరణకు..

# రెడ్ కార్పెట్



**భద్రాచలం/బూర్గంపహాడ్ ప్రభాతవార్త :** భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న ఐటీసీ పీఎస్‌పీడీలో 8వ ప్లాంట్ విస్తరణకు శుక్రవారం జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో ప్లాంట్ విస్తరణకు ప్రజలు రెడ్‌కార్పెట్ పరిచారు. దీంతో ప్రపంచ పరిశ్రమల్లో ఐటీసీ పీఎస్‌పీడీ టాప్ టెన్‌లో చేరబోతుంది. భారీ బందోబస్తు నడుమ ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. కాగా పర్యావరణంపై ప్రశ్నించే వారిని పోలీసులు గృహ నిర్భంధం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రజా ప్రతినిధుల ప్రసంగం ఆధ్యంతం ఐటీసీకి దాసోహంగా సాగింది. ప్రజాభిప్రాయ సేకరణకు ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

2 లో..

**ప్రపంచ పరిశ్రమల్లో టాప్ టెన్‌లో చేరబోతున్న ఐటీసీ పీఎస్‌పీడీ**

- భారీ పోలీసు బందోబస్తు నడుమ ప్రజాభిప్రాయ సేకరణ
- పర్యావరణంపై ప్రశ్నించే వారిని గృహ నిర్భంధం?
- ఆధ్యంతం ఐటీసీకి దాసోహంగా మారిన ప్రజాప్రతినిధుల ప్రసంగం
- ఐటీసీ పీఎస్‌పీడీ సేవలు అమోఘం : రేగా
- పరిశ్రమ ప్రాంత ప్రజలకు ప్రత్యేక ఆస్పత్రి నిర్మించాలి : ఎంపీ కవిత
- ప్రజాప్రతినిధులకు ప్రత్యేక గౌరవం కల్పించాలి : ఎమ్మెల్సీ తాత మధు
- సీఎస్ఆర్ నిధులను వినియోగంలో ప్రజలను భాగస్వాములను చేయాలి : పాయం
- గిరిజన అభ్యర్థులకు పారిశ్రామిక అభివృద్ధికి సహకారం అందించాలి : తాటి
- సీఈఎఫ్ ఆర్డర్ నెం.16 ఎందుకు అమలు చేయలేదు : పిచ్చయ్య


భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక పారిశ్రామిక ప్రాంతంలో నెలకొని ఉన్న ఇండియన్ టుబాకో కంపెనీ పేపర్‌బోర్డ్ అండ్ స్పెషాలిటీ పేపర్స్ డివిజన్ (ఐటీసీ పీఎస్‌పీడీ) విస్తరణలో భాగంగా శుక్రవారం పర్యావరణ అనుమతులపై ప్రజాభిప్రాయ సేకరణ స్థానిక భద్రాద్రి పబ్లిక్ స్కూల్ నందు నిర్వహించారు. ఈ సమావేశానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన వహించగా పర్యావరణ అధికారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బీ.రవీందర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు












2లో...

# జల కళ

- నిండుకుండలా భద్రాచలం వద్ద గోదావరి
- గంగమ్మకు ప్రత్యేక పూజలు అందిస్తున్న భక్తులు
- ఎగువన కురుస్తున్న వర్షాలతో మరింత వరద పెరిగే అవకాశం

**భద్రాచలం, ప్రభాతవార్త :**
భద్రాచలం వద్ద గోదావరి నిండుకుండలా ప్రవహిస్తూ జలకళను సంతరించుకున్నది. నిన్న మొన్నటి వరకు ఎడారిని తలపించిన గోదావరి ఒక్కసారిగా శుక్రవారం ఉదయం నుండి వరద నీటితో పరవళ్లు తొక్కుతూ చూపరులను మంత్రముగ్ధులను చేస్తుంది. గత మూడు రోజుల నుండి గోదావరి ఎగువ ప్రాంతమైన జయశంకర్ భూపాలపల్లి లక్ష్మీ (మేడిగడ్డ) బ్యారేజ్ నుండి 36 గేట్లు ఎత్తి 1,12,360 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. దీనికి తోడు గోదావరి ఉపనది అయిన తాలిపేరు ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు కురవడంతో గేటులు తెరిచి వరద నీటిని గోదావరిలోకి విడుదల

# భద్రాద్రి జిల్లా కలెక్టర్ హైదరాబాద్‌కు బదిలీ

## కొత్త కలెక్టర్‌గా ప్రియాంక ఆళ్ల



**కొత్తగూడెం, జూలై 14 – ప్రభాతవార్త:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న దురిశెట్టి అనుదీప్‌ను రాష్ట్రంలోనే ప్రాముఖ్యత కలిగిన హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేశారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఏఐఎస్‌ల బదిలీల్లో భాగంగా అనుదీప్‌ను హైదరాబాద్‌కు బదిలీ చేశారు. ఆయన స్థానంలో అక్కడ అదనపు బాధ్యతలో పనిచేస్తున్న అమయ్‌కుమార్ అదనపు బాధ్యతల్లో కొనసాగనున్నారు. కాగా కొత్తగూడెం కలెక్టర్‌గా 2016 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి, జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ ప్రియాంక ఆళ్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## భద్రాచలం ఐటీడీఏ పీవోగా ప్రతీక్ జైన్



16లో...

## అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు

### జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

మధ్య పేజీలో...

# ఐటీసీ పీఎస్‌పీడీలో 8వ ప్లాంట్ విస్తరణకు రెడ్ కార్పెట్

(మొదటి పేజీ తరువాయి..)

జరగకుండా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. ప్రజాభిప్రాయ సేకరణకు అడ్డుకుంటారనే నెపంతో ప్రశ్నించే అనేక మందిని గృహ నిర్భందంలో ఉంచి సమావేశం పూర్తయ్యేంత వరకు బయటకు రాకుండా అడ్డుకున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఐటీసీ పీఎస్‌పీడీ ఇచ్చిన అడ్డంకులు వద్దు.. 8వ యూనిట్ ముద్దు అనే నినాదానికి సమావేశానికి వచ్చిన ప్రజల నుండి అనూహ్య మద్దతు లభించింది. అయితే ఈ సమావేశానికి వచ్చిన ప్రజాప్రతినిధుల నుండి కూడా ఆధ్యంతం .. సంస్థ అభివృద్ధిని ఆకాంక్షిస్తూనే ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. అంతేకాకుండా వీరి మాట్లాడిన తీరు కూడా సంస్థ ప్రతినిధులను ప్రసన్నం చేసుకునే దిశగా కొనసాగిందని పర్యావరణ ప్రేమికులు ఆరోపిస్తున్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఐటీసీ సంస్థ ప్రతినిధి, హెచ్‌ఆర్ మేనేజర్ శ్యాంకిరణ్ మాట్లాడుతూ .. 1979వ సంవత్సరంలో ప్రారంబించిన భద్రాచలం పేపర్ బోర్డ్ (బీపీఎల్) సంస్థ అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతూ ఐటీసీ కంపెనీలో విలీనమై నేడు ఐటీసీ పీఎస్‌పీడీగా పిలుపబడుతుందని పేర్కొన్నారు. ఇప్పటిచే 1 యూనిట్ ద్వారా పేపర్ ఉత్పత్తిని ప్రారంభించి 7 యూనిట్లకు చేరుకొని ఆసియాలోనే నెంబర్ 1గా కొనసాగుతుందని అన్నారు. ఇప్పటికే 7,50వేల టన్నుల పేపర్ ఉత్పత్తితో దేశంలో అగ్రగామిగా ఉంటూ రూ.6000 కోట్లకు పైగా పెట్టుబడులతో సారపాకలోని కర్మాగారం కొనసాగుతుందని అన్నారు. అంతేకాకుండా 8వేల మందికి శాశ్వత కాంట్రాక్ట్ పద్దతుల ద్వారా ఉపాధి కల్పిస్తున్నామని క్లోరిన్ వాడకుండా బ్లీచింగ్ వ్యవస్థను ఏర్పరిచిన భారతదేశంలోనే తొలి పరిశ్రమ ఐటీసీ పీఎస్‌పీడీ అని అన్నారు. ఇక్కడి పరిశ్రమలో తయారయ్యే పేపర్ నాణ్యత ప్రమాణాల విషయంలో ప్రపంచ వ్యాప్తంగా అనేక అవార్డులను అందుకుందని అన్నారు. అంతేకాకుండా గత 5 సంవత్సరాల నుండి రూ.54 కోట్లలతో కార్పొరేట్ సోషల్ రెస్పాన్‌బిలిటీ ద్వారా సేవలు అందిస్తున్నామని, 21 గ్రామాలలో సుమారు 20వేల మంది విద్యార్ధులకు రూ.1.80లక్షలు నోట్ పుస్తకాలను రూ.2కోట్ల వ్యయంతో అందజేశామని అన్నారు. స్థానిక యువతకు ఉపాధిలో భాగంగా 5వేల మందికి వృత్తి శిక్షణా కోర్సుల్లోను, 4వేల మందికి ఉపాధి కోర్సుల్లోను శిక్షణ కల్పించామని, రూ.6కోట్లతో పరిశ్రమ సమీప ప్రాంతాలైన భద్రాచలం, బూర్గంపహాడ్ మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు ప్రహారీలు నిర్మించామని, రూ.27 కోట్లతో బూర్గంపహాడ్, భద్రాచలం మండల్లాల్లోని గ్రామాలకు మౌళిక వసతులు కల్పించామని అన్నారు. అదేవిధంగా పచ్చదనం, పారిశుద్ధ్యం కొరకు కోటి రూపాయలు వెచ్చించామని, భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి వ్యర్ధాల శుద్ధి కొరకు రూ.40లక్షలతో యంత్ర సామాగ్రి అందించామని అన్నారు. అంతేకాకుండా కోవిడ్ -19 సమయంలోను, గత సంవత్సరం సంబవించిన వరదల సమయంలోను కోట్లాది రూపాయలు ఖర్చు చేసి భోజన, వసతి, వైద్య సౌకర్యాలు కల్పించామన్నారు. కోవిడ్ -19 వ్యాప్తి సమయంలో 20070 మెట్రిక్ టన్నుల ఆక్సిజన్‌ను వివిధ ఆసుపత్రులకు సరఫరా చేశామని తెలియజేస్తూ 8వ మిల్లు విస్తరణ ద్వారా మరింత అభివృద్ధి దిశగా ముందుకు వెళ్ళేందుకు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టినట్లు వివరించారు. గడిచిన నాలుగు దశాబ్దాల నుండి సీఎస్ఆర్ నిదులు ద్వారా ఈ ప్రాంతంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. 8వ ప్లాంట్ విస్తరణలో భాగంగా



కాలుష్య నియంత్రణకు అవసరమైన అధునాతన పరికరాల కొరకు రూ.200ల కోట్లు కేటాయించి అత్యాధునిక పరికరాల ద్వారా అత్యుత్తమ ప్రమాణాలతో పర్యావరణానికి హాని కలగకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటూ 8వ మిల్లు విస్తరణ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. 8వ మిల్లు విస్తరణ ద్వారా స్థానిక ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ఎటువంటి అపోహ అవసరం లేదని స్థానికులకు అవసరమైన విద్య, వైద్యం, మౌళిక వసతులను సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. మిల్లు విస్తరణకు ప్రతి ఒక్కరూ సహకరించి పారిశ్రామిక ప్రాంతం మరింత అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించాలని కోరారు. ఈ సందర్భంగా జేసీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ సమావేశానికి విచ్చేసిన ప్రజాప్రతిధులు, ప్రజలు, పర్యావరణ ప్రేమికులు, ప్రజాసంఘాలు, ఎన్‌జీవోస్, మహిళా సంఘాలు తదితర వారి నుండి ఐటీసీ పీఎస్‌పీడీ పరిశ్రమ విస్తరణలో భాగంగా సుమారు రూ.3వేల కోట్లతో నిర్మించబోయే పరిశ్రమకు వలన కలిగే అనారోగ్యం, వాయు కాలుష్యం, జల కాలుష్యం వంటి సమస్యలపై వ్యక్తిగత అభిప్రాయాలను తెలియజేయమని కోరారు.

### -ఐటీసీ పీఎస్‌పీడీ సేవలు అమోఘం .. రేగా

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, స్థానిక నియోజకవర్గ శాసనసభ్యులు రేగా కాంతారావు మాట్లాడుతూ .. ప్రజాభిప్రాయ సేకరణలో వ్యక్తిగత అభిప్రాయం చెప్పడంలో తప్పులేదని, ఎదుటి వారి అభిప్రాయాలను తప్పు పట్టడం సమంజసం కాదని అన్నారు. ఒక ప్రజాప్రతినిధిగా కంటే వ్యక్తిగతంగా, ఒక రైతుగా ఈ కంపెనీ చేపడుతున్నటువంటి విస్తరణ పనులు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయని తెలిపారు. తను ఒకరైతుగా 70 ఎకరాలు జామాయిల్ వ్యవసాయం చేస్తున్నానని చేస్తున్నానని, స్థానికంగా ఐటీసీ ఏర్పాటు వలన ఈ ప్రాంత ప్రజలకు అనేక రకాల లాభాలు ఉంటాయని అన్నారు. ఐటీసీ సహకారంతో భారీ ఎత్తున హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరిగిందని గుర్తు చేశారు. గత సంవత్సరంలో వరదల సమయంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఐటీసీ పీఎస్‌పీడీ సంస్థ సహకారం మరువలేనివని కొనియాడారు. పూర్తి ఏజెన్సీ ప్రాంతమైన పినపాక నియోజకవర్గంలో 1/70 నిబంధనల వలన పరిశ్రమలు రావడం కష్టసాధ్యమని, ఉన్న పరిశ్రమలను కాపాడుకుంటూ మరింత విస్తరింప చేయడానికి సహకరించడం ఏజెన్సీ ప్రాంత ప్రజల బాధ్యత అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కే.తారక రామారావు అభివృద్ధి కాంక్షతో పరిశ్రమలకు స్వాగతం పలుకుతుంటే అందులో భాగంగా ఏజెన్సీ ప్రాంతమైన ఐటీసీ పీఎస్‌పీడీ పరిశ్రమలో 8వ ప్లాంట్ విస్తరణకు సుమారు రూ.3వేల కోట్లు కేటాయించడంపై ఐటీసీ సంస్థకు కృతజ్ఞతలు తెలియజేశారు. అభివృద్ధి నిరోధకులు కొంతమంది లేనిపోని అపోహాలతో సమస్యలను సృష్టించాలనుకుంటే నష్ట పోయేది ఈ ప్రాంత గిరిజన యువతేనని అన్నారు. అదేవిధంగా ఈ ప్రాంత ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకుని పర్యావరణం కొరకు రూ.200ల కోట్లు కేటాయించి అత్యాధునిక టెక్నాలజీతో కాలుష్యాన్ని నివారించడం అభినందనీయమని తెలియజేశారు. కోవిడ్ -19, వరదల సమయాల్లో ఐటీసీ పీఎస్‌పీడీ సేవలు అమోఘమని కొనియాడారు.

### -పరిశ్రమ ప్రాంత ప్రజలకు ప్రత్యేక ఆసుపత్రి నిర్మించాలి .. ఎంపీ కవిత

మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత మాట్లాడుతూ .. రూ.3వేల కోట్ల పై చిలుకు వ్యయంతో నిర్మించనున్న ఐటీసీ పీఎస్‌పీడీ 8వ ప్లాంట్ విస్తరణలో స్థానికంగా వెనుకబడిన గిరిజన నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు మౌళిక వసతులు ఏర్పాటు చేయాలని ఆమె అన్నారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రంలో తన నియోజకవర్గ పరిధిలో ఐటీసీ పీఎస్‌పీడీ అభివృద్ధిలో భాగంగా 8వ ప్లాంట్ విస్తరణ చేయడం అభినందనీయమని తద్వారా కలిగే నష్టాల నివారణపై సంస్థ చర్యలు తీసుకుంటూ ఈ ప్రాంత ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలతో పాటు గ్రామాలలో మౌళిక వసతులు ఏర్పాటు చేయాలని, ఈ ప్రాంత ప్రజలను తమ బిడ్డలుగా భావించి వారికి భరోసా కల్పించాలని ఆమె కోరారు. ఆది నుండి సామాజిక బాధ్యతతో ఐటీసీ పీఎస్‌పీడీ సంస్థ పెద్దన్న పాత్ర పోషిస్తుందని చెప్పడంలో అతిశయోక్తి లేదని, విపత్కర పరిస్థితులలో ఐటీసీ పీఎస్‌పీడీ సంస్థ తన దాతృత్వాన్ని చాటుకుందని అన్నారు. అదేవిధంగా ఈ ప్రాంత చిరకాల కోరిక అయిన ప్రత్యేక ఆసుపత్రిని నిర్మించి ఈ ప్రాంత ప్రజలకు వైద్య సౌకర్యాలు కల్పించాలని కోరారు. పరిశ్రమ విస్తరణకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఎంపీ కవిత తెలియజేశారు.

### -ప్రజాప్రతినిధులకు ప్రత్యేక గౌరవం కల్పించాలి ... ఎమ్మెల్సీ తాత మధు

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ ... స్థానికంగా గిరిజనులు, వెనుక బడిన వర్గాలు అధికంగా ఉండే ఈ ప్రాంతంలో పారిశ్రామికంగా అభివృద్ధి దిశగా దూసుకుపోతున్న ఐటీసీ పీఎస్‌పీడీ సంస్థ 7 ప్లాంట్‌లతో అగ్రగామిగా కొనసాగుతూ 8వ ప్లాంట్ విస్తరణలో ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతున్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ ప్లాంట్ విస్తరణకు తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. పురోగతి ఉన్నచోటే అభివృద్ధి ఉంటుందని, సుమారు ప్రత్యక్ష, పరోక్షంగా 10వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న సంస్థ నేడు 8వ ప్లాంట్ విస్తరణలో ముఖ్యంగా ఎంప్లాయ్‌మెంట్‌ను, రైతులు సరఫరా చేసే ముడిసరుకుకు మద్దతు కల్పించడంలోను, పర్యావరణ కాపాడడంలోను, సమీప ప్రాంత ప్రజలకు మౌళిక వసతులు కల్పించడంలోను ఐటీసీ పీఎస్‌పీడీ తప్పనిసరిగా ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని నడుచుకోవాలని సూచించారు. అదేవిధంగా స్థానిక ప్రజాప్రతినిధులకు సముచిత గౌరవం ఇవ్వాలని, వారి అభిప్రాయాలను సేకరించడానికి ఒక ప్రత్యేక లేజర్ ఆఫీసర్‌ను ఏర్పాటు చేసి వారి ద్వారా ఎప్పటికప్పుడు వారు తీసుకువచ్చిన సమస్యలను పరిష్కార దిశగా సహకరించాలని సూచించారు.

### -సీఎస్ఆర్ నిధులను వినియోగంలో ప్రజలను భాగస్వాములను చేయాలి .. పాయం

పినపాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. పారిశ్రామికంగా నియోజకవర్గంలో ఐటీసీ పీఎస్‌పీడీ ఎంతో అభివృద్ధి చెందుతుందని ఈ ప్రాంత అభివృద్ధికి సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని కరోనా కాలంలో ఐటీసీ పీఎస్‌పీడీ సంస్థ సేవలు మరువలేనివని కొనియాడారు. వరదల సమయంలో వరద బాధితులకు వసతులతో పాటు ఆహారాన్ని అందించి ఈ ప్రాంత ప్రజలకు మేమున్నామనే భరోసాను ఐటీసీ పీఎస్‌పీడీ సంస్థ కల్పించిందని తెలిపారు. 8వ ప్లాంట్ విస్తరణలో భాగంగా స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించే దిశగా చర్యలు తీసుకోవాలని స్థానికంగా వైద్యశాలను నిర్మించాలని ఆయన కోరారు. విస్తరణకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేశారు.

### -గిరిజన అభ్యర్ధులు పారిశ్రామిక అభివృద్ధికి సహకారం అందించాలి .. తాటి

అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. ఐటీసీ పీఎస్‌పీడీ సంస్థ ఏజెన్సీలోని యువకుడు ఉద్యోగాల్లో అవకాశాలు లేక, ఉపాధులు లేక అనేక మంది నిరుద్యోగ సమస్యలను ఎదుర్కొంటున్నారని, అట్టి వారికి కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడానికి ఆర్థిక పరమైన ఋణ సౌకర్యం నేరుగా కానీ, లేక బ్యాంకుల ద్వారా కానీ కల్పించాలని సుచించారు. పరిశ్రమ విస్తరణకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేశారు.

### -సీఎఫ్ఈఆర్ ఆర్డర్ నెం.16 ఎందుకు అమలు చేయలేదు .. పిచ్చయ్య

ఐటీసీ పీఎస్‌పీడీ పరిశ్రమ విస్తరణలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణ ఐటీసీ సంస్థకు వత్తాసు పలికేటట్లు జరిగిందే తప్ప ప్రజల అభిప్రాయాన్ని స్వేచ్ఛగా చెప్పుకునే పరిస్థితి ఇక్కడ లేదని ఆరోపించారు. ప్రజాభిపాయ సేకరణ అనేది గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించాలి కానీ ఐటీసీ సంస్థ అంతర్భాగంలో గొంతును ఏర్పాటు చేసి ప్రజల గొంతును నొక్కుతున్నారని అన్నారు. ఐటీసీ పీఎస్‌పీడీ వారి సంస్థ ప్రతినిధులు చెప్పే కల్లుబొల్లు మాటలు మేము నమ్మమని 2010వ సంవత్సరంలో ఏర్పాటు చేసిన 7వ ప్లాంట్ విస్తరణలో భాగంగా పర్యావరణ అధికారులు సూచించిన నిబంధనలు నేటికి అమలు కాలేదని, కన్‌స్టెంట్ ఎస్టాబిలిస్మెంట్ (సీఎఫ్ఈఆర్) ఆర్డర్ నెంబర్ 16ను త్రుంగలో తొక్కుతూ ఆనాడు పరిశ్రమ విస్తరణలో భాగంగా 289 ఎకరాల్లో గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేస్తామన్న ఇచ్చిన హామీ మరిచి నేడు మరోకొత్త మోసానికి నాంది పలుకుతుంటే దానికి పర్యావరణ అధికారులు వత్తాసు పలుకుతున్నారని దీనికి ఏం సమాధానం చెపుతారని పర్యావరణ అధికారిని ప్రశ్నించారు. గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేసేంతవరకు పరిశ్రమ విస్తరణను ఎట్టి పరిస్థితుల్లో అడ్డుకుని తీరుతామని హెచ్చరించారు. అనంతరం ప్రజాభిప్రాయ సేకరణలో వచ్చిన సమాచారాన్ని, ఫిర్యాదులను ప్రభుత్వానికి సమర్పిస్తామని సభాధ్యక్షులు జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, పర్యావరణ శాఖ అధికారి రవీందర్ తెలియజేశారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో స్థానిక జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, సర్పంచ్‌లు, తాళ్ళూరి ట్రస్ట్ చైర్మన్ పంచాక్షరయ్య, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల అధ్యక్షులు, డీఎస్పీ వెంకటేష్, నలుగురు సీఐలు, ఆరుగురు ఎస్సైలు, 60 మంది కానిస్టేబుళ్ళు ఐటీసీ పీఎస్‌పీడీ కాంట్రాక్టర్‌లు, ఉద్యోగస్తులు,సమీప గ్రామాల నుండి భారీ సంఖ్యలో ప్రజలు పర్యావరణ ప్రేమికులు, ఎన్‌జీవోస్, మహిళా సంఘాలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జల కళ

(మొదటి పేజీ తరువాయి..)

చేశారు. దీంతో భారీ స్థాయిలో వరద నీరు గోదావరిలో చేరుకుని భద్రాచలం వద్ద శుక్రవారం సాయంత్రానికి 19.4 అడుగులకు చేరుకున్నది. దీనితో శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయం వద్ద స్నానఘట్టాలలోనికి వరద నీరు చేరుకున్నది. ఇటీవల కరకట్టపై ఉన్న స్లూయిజ్‌లను మరమ్మత్తులు చేపట్టిన అధికారులు వాటిని పూర్తి స్థాయిలో పనులు పూర్తి చేయకపోవడంతో వరద మరింత పెరిగితే రామాలయ పరిసర ప్రాంతాల్లో వరద నీరు చేసే ప్రమాదం ఉందని, సమీప కాలనీ వాసులు ముంపుకు గురయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ఇరిగేషన్ అధికారులు స్లూయిజ్‌ల మరమ్మత్తులను పూర్తి చేసి వరద నీటిని పట్టణంలోకి ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలని ముంపు ప్రాంత వాసులు కోరుతున్నారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని అనేకమంది భక్తులు గోదావరి వద్దకు చేరుకుని గంగమ్మకు పసుపు, కుంకుమలతో ప్రత్యేక పూజలు నిర్వహించి గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని గంగమ్మ శాంతించమని కోరుకుంటున్నారు.

## సమ్మెను విరమింప చేయండి: గోపాలరావు



వైరా,జులై13,ప్రభాతవార్త:

వైరాలో గత 9 రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు నిరహార దీక్ష చేస్తున్న సందర్భంగా సిపిఐ వైరా మండల కార్యదర్శి యామాల గోపాలరావు శుక్రవారం శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెఇపారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ గత 9 రోజులుగా పంచాయతీ కార్మికులు దీక్షలు చేస్తున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉందని, గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్మికులు లేక అస్తవ్యస్థంగా ఉందని, గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న పని విధానాన్ని బట్టి వారికి జీతాలు నెలకు రూ.19వేలు గౌరవ వేతనంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల కార్యదర్శి గారపాటి అశోక్, పట్టణ కార్యదర్శి మిట్టపల్లి రాఘవరావు, గంజినబోయిన తిరుమలయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లయన్ గవర్నర్ శివప్రసాద్‌కు ఘనస్వాగతం పలికిన లయన్ సభ్యులు



వైరా,జులై13,ప్రభాతవార్త:

లయన్స్‌క్లబ్ 320ఈ 2023-24 నూతన జిల్లా గవర్నర్ శివప్రసాద్ అమెరికా బోస్టన్ నగరంలో గవర్నర్‌గా ప్రమాణస్వీకారం చేసి తొలిసారి వైరా వచ్చిన సందర్భంగా అయ్యప్ప క్షేత్రం వద్ద గవర్నర్ శివప్రసాద్‌కు లయన్ విడిజి2 నంబూరి మధుసూదన్‌రావు, లయన్ ఫాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు వుంద్రు వరలక్ష్మి, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేందర్‌రావు, కోలాట బృందంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శివప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ఘనంగా స్వాగతం పలికిన సభ్యులను, నాయకులను ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూకల ప్రసాదరావు, చింతోజు నాగేశ్వరరావు, గజ్జల కృష్ణమూర్తి, తోటకూర శ్రీకాంత్, కిషన్‌రాయ్, రామకృష్ణ, అబ్బూరి రమేష్, జాలా మహాలక్ష్మి, చెరుకూరి శ్రీనివాసరావు, రీజియన్ సెక్రటరీ వై.బుచ్చిరామారావు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగల నివారణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించండి



కామేపల్లి, జూలై 14 ప్రభాతవార్త:



జాతీయ నులిపురుగల నివారణ దినోత్సవంను విజయవంతంగా నిర్వహించాలని డాక్టర్ జి.శిరీష కోరారు. కామేపల్లి మండల వ్యాప్తంగా ఈనెల 20వ, తేదీన నిర్వహించనున్న నులిపురుగుల నివారణ కార్యక్రమం విజయవంతంకై శుక్రవారం కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన మండల టాస్క్‌ఫోర్స్ సమావేశంలో ఆమె ప్రసంగించారు. నులిపురుగుల నివారణ దినం ప్రాధాన్యతను వివరిస్తూ నులిపురుగుల నివారణమాత్రాలను తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాలను విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు వివరించి చైతన్య పర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఇవో బి.దూప్‌సింగ్, హెల్త్ సూపర్‌వైజర్లు, సిబ్బంది, అంగన్‌వాడి సూపర్‌వైజర్ వి.లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.


## కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలి



వైరా,జులై14,ప్రభాతవార్త:

వైరాలో మండల పరిషత్ కార్యాలయం నందు సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులకు పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, కాంగ్రేస్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కట్ల రంగారావు మాట్లాడుతూ పది రోజులుగా సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని, అలాగే పంచాయతీ కార్మికులకు రూ.19వేలు గౌరవ వేతనం ఇవ్వాలని, పంచాయతీ కార్మికులకు ప్రతి నెల టైంకు వేతనం అందజేయాలని, పంచాయతీ కార్మికులకు రావాల్సిన పాత బకాయిలను చెల్లించాలని, లేనిపక్షంలో కాంగ్రేస్ పార్టీ పక్షాన వారికి అండగా నిలబడుతుందని, కాంగ్రేస్ ప్రభుత్వం మరో నాలుగు నెలల్లో అధికారంలోకి రాగానే పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు కట్ల నాగరాజు, కట్ల సంతోష్, వెంపటి రంగా, కట్ల శ్రీకాంత్, రేచర్ల రామారావు, గుత్తికొండ వీరబాబు, రేచర్ల నాగేశ్వరరావు, యామాల కిరణ్, రేచర్ల పుల్లయ్య, పానెం భాస్కర్, రేచర్ల విశ్వనాథం, వినోద్, కోటిరెడ్డి, గుడిమల్ల జ్ఞానరత్నం, వైరా మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కంభంపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి : కౌన్సిలర్ సునీత ప్రసాద్



వైరా,జులై13,ప్రభాతవార్త:

పరిసరాల పరిశుభ్రత కోసమే ఫ్రైడే డ్రైడే కార్యక్రమం చేపట్టడం జరిగిందని వైరా మున్సిపాలిటీ 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ అన్నారు. శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని వార్డులో కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ మున్సిపాల్ ఆరోగ్య సిబ్బందితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో తిరిగిన కౌన్సిలర్ సునీత ప్రసాద్ పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పరిసరాలు పరిశుభ్రత ద్వారా వ్యాధులు ప్రబలకుండాఆ దోమలు వృతి చెందవని అన్నారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో అందరూ భాగస్వాములై ఇంటి పరిసరాలతో పాటు వార్డును కూడా పరిశుభ్రంగా ఉంచుకుందామని సునీతప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారి లాల్‌మియా, ఏఎన్ఎం శ్రీలత, ఆర్పి నాగమణి, అంగన్‌వాడీ టీచర్ శ్రీదేవి, ప్రభాకర్, పలువురు మున్సిపాలిటీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

వైరా,జులై13,ప్రభాతవార్త:

గత 9 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే జేఏసి నాయకులతో చర్చలు జరిపి కార్మికుల న్యాయమైన కోరికను పరిష్కరించాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం వైరా మండల పరిషత్ కార్యాలయం వదనద 9వ రోజు కొనసాగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం సమ్మెలో ఉన్న కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి వారి డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. సమ్మె వలన గ్రామాల్లో పారిశుధ్యం, త్రాగునీరు మూలనపడ్డాయని, వర్షాలతో ప్రజలకు అంటూ రోగాలు సోకే అవకాశాలు ఉన్నాయని, వెంటనే సమ్మెకు విరమింపజేయాలని కోరారు. కార్మికుల డిమాండ్లు పరిష్కారం అయ్యేంత వరకు ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని విజ్ఞపినత చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు వైరా మండల కన్వీనర్ బాజోజు రమణ, సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ సభ్యులు కొంగర సుధాకర్, మిషన్ భగీరథ కార్మిక యూనియన్ జిల్లా కార్యదర్శి పాపగంటి రాంబాబు, ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్య, జిల్లా నాయకులు లాల్‌మియా, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఆగి ఉన్న లారీలోని 250లీటర్ల డీజిల్ చోరీ



తిరుమలాయపాలెం, జూలై 14, ప్రభాతవార్త :

మండల పరిధిలోని సుబ్లేడ్ క్రాస్ మాదిరిపురం స్టేజి వద్ద ఆగి ఉన్న లారీలోని 250 లీటర్ల డీజిల్‌ని గుర్తు తెలియని దుండగులు చోరీ చేసిన సంఘటన గురువారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. లారీ డ్రైవర్ మదుకుమార్ ప్రరసాద్ వివరాలు ప్రకారం బుధవారం రోజున విశాఖపట్నం నుంచి బొగ్గులోడుతో బయలుదేరిన లారీ ఎపీ 39యుకె 7794 నెంబర్ గల లారీ మహారాష్ట్రకు వెలుతుండగా బుధవారం అర్ధరాత్రి డ్రైవర్‌కి నిద్రరావడంతో సుబ్లేడ్ క్రాస్ రోడ్డు వద్ద లారీ రోడ్డు ప్రక్కన ఆపి నిద్రిస్తుండగా మూడున్నర గంటల సమయంలో లారీలోని 250 లీటర్ల డీజీల్‌ని గుర్తు తెలియని దుండగులు దొంగిలించారు. నిద్రలేచిన డ్రైవర్లు లారీని స్టార్ట్ చేసేందుకు ప్రయత్నించగా స్టార్ట్ కాకపోవటంతో అనుమానంతో డీజిల్ ట్యాంకర్‌ను చెక్ చేయగా ట్యాంక్ కున్న పెట్టెను తొలగించి డీజిల్‌ని తీసుకెళ్ళినారని వివరించారు. డీజిల్‌ని దొంగలించిన దుండగుల కదలికలు పక్కన ఉన్న హోటల్‌లో ఉన్న సీసీ కెమెరాలలో రికార్డు అయ్యాయి. డీజిల్ ధర సుమారు రూ. 25వేలు ఉంటుందని డ్రైవర్ వివరించారు. డీజిల్‌ని దొంగలించిన వారిని గుర్తించి మాకు సహకరించాలని డ్రైవర్ స్దానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గతంలో కూడా డీజిల్‌ని గుర్తు తెలియని వ్యక్తులు పలు వాహనాల్లో చోరీకి పాల్పడుతున్నారని కంప్లైట్‌లు ఉన్నాయి.

## ఇద్దరి పై బైండోవర్ కేసు నమోదు

ఇల్లెందు, ప్రభాతవార్త:

గుడుంబా అమ్మకాలు చేపడుతూ పట్టుబడిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎక్సైజ్ ఎస్సై పి. రమాదేవి తెలిపారు. శుక్రవారం టేకులపల్లి మండలంలోని ఏకాలని తండాకు చెందిన గుగులోత్ సరిత, బద్దుతండాకు చెందిన బదావత్ భావ్‌సింగ్‌లు గతంలో నాటు సారా అమ్మకాలు చేపడుతూ పట్టు పడగా తహాశీల్ధార్ వీరభద్రం ఎదుట బైండోవర్ చేసి సొంత పూచికత్తుపై విడిచి పెట్టామన్నారు. గుడుంబా అమ్మకాలు చేపడితే శాఖపరమైన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో హెచ్‌సి బి.రవిబాబు, హెచ్‌సి ఎస్‌కె. బాబా, ఈసీ జి. తులిసియ, ఈసీ ఎస్ నరసింహచారిలు ఉన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

జూలూరుపాడు, జూలై 14 - ప్రభాతవార్త:

మండలంలోని కరివారిగూడెం కాలనీకి చెందిన కొర్రా చందులాల్ (45) గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. ఆస్పత్రిలో చికిత్స చేయించేందుకు గాను డబ్బులు లేకపోవడం వల్ల కొంతమంది వద్ద నుంచి అప్పులు చేశాడు. అప్పులు చేసిన డబ్బులతో వైద్యం చేయించుకున్నాడు. వైద్యం చేయించుకున్నాడు. ఆరోగ్యం కుదుటపడకపోవడంతో అనారోగ్య సమస్యల గురించి చికిత్స కోసం తీసుకున్నటువంటి అప్పుల గురించి తీవ్ర మనస్థాపానికి లోనై శుక్రవారం గుర్తు తెలియని పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో పడి ఉండగా కుటుంబ సభ్యులు, గ్రామస్తులు చికిత్స కోసం ఆస్పత్రికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తుండగా మరణించాడు. తన భర్త చందులాల్‌కు ఆరోగ్యం బాగోక ఆరోగ్య సమస్యల గురించి చేసిన అప్పుల గురించి బాధపడి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులకు ఫిర్యాదు చేసింది. జూలూరుపాడు ఎస్సై గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.






## గృహలక్ష్మీ పథకం అమలు చేయాలి

**-సీపీయం జిల్లా కమిటీ సభ్యుడు యలమంచి వంశీకృష్ణ**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇండ్లు కట్టించేందుకు గృహలక్ష్మీ పథకాన్ని ప్రకటించిందని అట్టి పథకాన్ని వెంటనే అమలు చేయాలని సీపీయం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీయం పార్టీ ఆధ్వర్యంలో కొత్తపల్లి గ్రామస్తులతో కలిసి దుమ్ముగూడెం ఎంపీడీవో జీ.ముత్యాలరావుకు శుక్రవారం ఇండ్లు, ఇండ్లస్థలాల మంజూరు కోసం ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ .. దుమ్ముగూడెం మండలంలో కేవలం 290 డబుల్‌బెడ్‌రూం ఇండ్లు మాత్రమే మంజూరు అయ్యాయని, అందులో 215 పూర్తయ్యాయని, ఇంకా 75 డబుల్‌బెడ్‌రూం ఇండ్లు పూర్తి కావాల్సి ఉందని, నత్తనడకన సాగుతున్న డబుల్‌బెడ్‌రూం ఇండ్లు త్వరిత గతిన ప్రభుత్వం పూర్తి చేయాలని, అర్హులైన పేదలందరికి గృహ లక్ష్మీ పథకం ద్వారా ఇండ్ల స్థలాలు, ఇండ్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి గ్రామస్తులు, కొర్సా విమల, కొర్సా లక్ష్మీదేవి, అపకా నాగమ్మ, అపకా చంటి, పొడియం భద్రమ్మ, అపకా రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ హాస్టల్‌లో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న ఎస్సీ హాస్టల్‌లో ఉన్న విద్యార్థులకు శుక్రవారం ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ చేతులమీదుగా పుస్తకాలను స్కూల్ బ్యాగులను బెడ్‌షీట్, కార్పెట్లు, స్టీల్ ప్లేట్‌లు, గ్లాసులు, శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జడ్పీటీసీ మాట్లాడుతూ .. హాస్టల్‌లో చదువుకుంటున్న విద్యార్థులు క్రమ శిక్షణతో మెలుగుతూ విద్యను అభ్యసించాలని విద్యపై మక్కువతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని వారు విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొర్సా చిలకమ్మ, ఎస్సీ హాస్టల్ సంక్షేమ అధికారి డీ.మల్లికార్జునరావు, జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్.ఎం.శంకర్, సర్పంచ్ మడి రాజేష్, పలువురు గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:*



భద్రాచలం శిల్పి నగర్‌కు చెందిన బుల్లి ఏసు, బుల్లి లలితల కుమారుడు 20 సంవత్సరాలు గల బుచ్చయ్య అను వ్యక్తి తేదీ ఈనెల 9న రాత్రి 9 గంటల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లి వస్తానని చెప్పి తిరిగి ఇంటికి రాలేదని, ఎటువంటి ఆచూకీ తెలియకపోవడంతో భద్రాచలం పోలీస్ స్టేషన్‌కు బుచ్చయ్య తల్లిదండ్రులు వచ్చి ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వ్యక్తి ఆచూకీ వివరముల తెలిసిన వారు భద్రాచలం పోలీసులకు సమాచారం తెలియజేయగలరని పోలీసులు పేర్కొన్నారు.

# ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**-డాక్టర్ సూరపనేని శ్రీక్రాంతి**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:*



సంతాన లేమి సమస్యతో బాధపడుతున్న మహిళల కోసం 20 వేలకు పైగా దంపతులకు విజయవంతమైన చికిత్స అందించిన హైదరాబాదులోని ప్రఖ్యాత గాంచిన హెగ్డే ఫెర్టిలిటీ హాస్పిటల్, శ్రీ సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో భద్రాచలంలోని మా సురక్ష హాస్పిటల్ నందు ఈనెల 16వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని శ్రీ సురక్ష హాస్పిటల్ డైరెక్టర్ గైనకాలజిస్ట్ డాక్టర్ సూరపనేని శ్రీకాంతి తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంతి మాట్లాడుతూ.. నేటి సమాజంలో చాలా మంది మహిళలు పిసిఓడి, హార్మోన్‌ల సంకేతక్కువ ఉండటం తదితర సమస్యతో బాధపడుతూ వివాహ అనంతరం సంతానం కలగక సంతానలేని సమస్యతో బాధపడుతూ మా హాస్పిటల్‌కు చికిత్స కోసం వస్తున్న వారి సంఖ్య ఎక్కువగా ఉన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఉచిత సంతాన సాఫల్య శిబిరాన్ని ఈ ప్రాంత ప్రజల కోసం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరంలో హైదరాబాద్‌కు చెందిన హెగ్డే హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ సంతాప సాఫల్య వైద్య నిపుణులు డాక్టర్ రాగసుధా ఎంఎస్ ఓబీజీ, రిప్రొడక్టివ్ మెడిసిన్, ఇన్ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ ఉచితంగా ఓపి సేవలు అందించటంతో పాటు సంతానలేమి సమస్యలను అధిగమించడానికి సలహాలు, సూచనలు కూడా ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. అలాగే ఈ ఉచిత సంతాన సాఫల్య శిబిరంలో రక్త పరీక్షలపై 50% డిస్కౌంట్, అలాగే అల్ట్రాసౌండ్ స్కానింగ్‌పై 50శాతం డిస్కౌంట్ ఇవ్వనున్నట్లు తెలిపారు. కావున ప్రజలందరూ ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9069313333కు సంప్రదించాలని సూచించారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



## జీపీ కార్మికుల సమ్మెకు బీఎస్ఆర్ కెస్ సంఘీభావం

*రఘునాథపల్లి,జూలై 14 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద మండలంలోని అన్ని గ్రామపంచాయతీ సిబ్బంది చేపట్టిన సమ్మె శుక్రవారం 9వ రోజుకు చేరుకుంది. ఇట్టి నిరవధిక సమ్మెకు భవన నిర్మాణ కార్మికసంఘం ప్రతినిధులు సంపూర్ణ మద్దతు తెలియచేశారు. ఈసందర్భంగా కార్మికులను ఉద్దేశించి భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాసమల్ల కొమురయ్య మాట్లాడుతూ జీపీ సిబ్బంది ఇన్ని రోజుల సమ్మెచేస్తున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లేనా లేదని అన్నారు. గ్రామాలలో చెత్తాచెదారంతో మురికి కూపాలు అయినాయని, వర్షాకాలంలో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం కండ్లు తెరిచి కార్మిక, ఉద్యోగుల సమస్యలను డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. లేకుంటే సమ్మెను సాగదీస్తే కార్మికులతో సహా మేము కూడా పెద్దఎత్తున అసెంబ్లీ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వాతాల యాదగిరి, జిల్లా కోశాధికారి తూడి అంజయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి చిన్న పాకరత్నం, కొమ్మగల్ల క్రిష్ణ, బొమ్మర్ల యాకయ్య,కుమ్మరికుంట్ల సాయిలు, కడారి శ్రీనివాస్, ఇమ్మడిశెట్టి కర్ణాకర్, వివిధ గ్రామల ఉద్యోగ కార్మికులు పాల్గొన్నారు.

## ఎంఈవో నిర్లక్ష్య వైఖరి విడనాడాలి

*పాలకుర్తి, జూలై 14 ప్రభాతవార్త :*

పాఠశాలలను బలోపేతం చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులను సక్రమంగా అమలు పరుస్తూ ప్రభుత్వ పాఠశాలను పరిరక్షించవలసిన ఎంఈవో భగవాన్ అధికార దుర్వినియోగానికి యధేచ్ఛగా పాల్పడుతున్నారని టీపీటీఎఫ్ మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు డి.వెంకటేశ్వర్లు, పి.వెంకటనర్సయ్య అన్నారు. ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశంలో ఉపాధ్యాయుల సర్దుబాటు విషయంలో ప్రభుత్వ నిబంధనలను సక్రమంగా అమలు పరచాలని, ఏ కేడర్ ఉపాధ్యాయులను ఆ కేడర్‌లోనే సర్దుబాటు చేయాలని అన్నారు. మండలంలోని ఉపాధ్యాయులకు అందుబాటులో ఉండాలని సూచించినందుకు అర్ధాంతరంగా సమావేశం మధ్యలో వెళ్లిపోవడం జరిగిందని, నేను పది మండలాలకు ఎంఈవోను నేను అందుబాటులో ఉండను, నాపై డీవోకు ఫిర్యాదు చేసుకోండని చెప్పడం బాధాకరమని అన్నారు. అర్ధాంతరంగా ఆగిపోయిన ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశాన్ని ఎన్.యాకయ్య నోడల్ అధికారి నిర్వహించి ఉపాధ్యాయుల సర్దుబాటు పూర్తిచేసి పది రోజులు కావస్తున్నప్పటికీ ఉత్తర్వులు జారీ చేయకుండా ఎంఈవో కాలయాపన ఇస్తున్నాడని అన్నారు. వెంటనే ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులు జారీ చేయాలని వారు అన్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటా

*పాలకుర్తి, జూలై 14 ప్రభాతవార్త :*



ప్రతీ కార్యకర్త కుటుంబాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటానని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. అనారోగ్యానికి గురైన పాలకుర్తి మాజీ ఎంపీటీసీ కమ్మగాని మంజుల, పరమేశ్వర్ కుమారుడిని హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో శుక్రవారం పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటానని ఆయన తెలిపారు. ఆయనవెంట జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, కె.నాగన్న, కమ్మగాని వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## దయన్న చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్‌లైసెన్స్ మేళా

*కొడకండ్ల, జూలై 14 ప్రభాతవార్త :*

నియోజకవర్గ ప్రజలకు ఎర్రబెల్లి దయాకర్‌రావు చారిటబుల్‌ట్రస్టు ద్వారా 18సంవత్సరాలు దాటిన ప్రతీ ఒక్కరికి ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ అందించనున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. మండల యూత్ అధ్యక్షుడు దేశగాని సతీష్‌గౌడ్, మండలపార్టీ కార్యాలయంలో శుక్రవారం మాట్లాడుతూ ఈనెల 17నుంచి 31వరకు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో మండలపార్టీ కార్యాలయంలో అప్లికేసన్స్ తీసుకోవడం జరుగుతుందని, యువత ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ దరఖాస్తు చేసుకునే వారు జతచేయాల్సిన పత్రాలు ఆధార్‌కార్డు, పాన్‌కార్డు, టెన్త్ సర్టిఫికెట్, రెండుపాస్‌పోర్ట్‌సైజ్ ఫోటోలు, మరిన్ని వివరాలకోసం 9492117250 / 8977003014 నంబర్లను సంప్రదించి సద్వినియోగం చేసుకోవాలన్నారు.



# దోమల నివారణ చర్యలపై అవగాహన

బోనకల్ ప్రభాతవార్త:

బోనకల్ మండలం ఆళ్లపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ ఆశా అంగన్వాడీలతో సమావేశం సర్పంచ్ మర్రి తిరుపతిరావు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. శుక్రవారం నుంచి గ్రామాల్లో వర్షాకాలం సీజన్ వచ్చిందంటే ఇండ్లలలో ఉన్న గాబులు, పాత్రలు, కొబ్బరి బొండాలు , పాతాకవరులులో వర్షదారం వల్ల మురుగు నీళ్ళు పేర్కొని దోమలు స్థావరాలు చేస్తాయని, దోమలు పెరగటం వల్ల వ్యాధి నిరోధకమైన వ్యాధులు వస్తాయని, వాటిని అరికట్టేందుకు డివాటారింగు చేసి, ప్రజలకు దోమలు పెరగకుండా ఆవగాహన కల్పించాలని, ప్రతి డోర్ తిరుగుతూ నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మూడు టిములు ఏర్పాటు చేశారు. టిములు వారిగా గ్రామం మొత్తం తిరాగాలని నిర్ణయించారు. అనంతరం గ్రామంలో డివాటారింగు చేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి తిరుపతిరావు, పంచాయతీ కార్యరద్శి పరశురాం, ఆశా కార్యకర్త రత్నకుమారి, అంగన్వాడీ టీచర్లు, హుసేన్ బీ, గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

కోదాడ రూరల్, జూలై 14 ప్రభాతవార్త



పట్టణ పరిధిలోని 31వ వార్డులో మంచి నీటి పైప్‌లైన్ పనులను శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ అధికారుల పర్యవేక్షణలో సత్వరమే పనులు పూర్తి చేయాలని, ప్రజలు కూడా పనుల పర్యవేక్షణలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తిపిరిశెట్టి సుశీల రాజు, పెండెం వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు రామినేని సత్యనారాయణ, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ఓబీసీ జనగణన చేపట్టాలి

కోదాడ టౌన్, జూలై 14 ప్రభాతవార్త



జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో ఓబీసీలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ నెల 27, 28 తేదీల్లో నిర్వహించే ఛలో ఢిల్లీ కార్యక్రమ వాల్‌పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, జాతీయ జనగణనలో బిసి కుల గణన చేపట్టాలని, బిసి ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గండిచెర్వు వెంకన్నగౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, కౌన్సిలర్ కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, ఎంపిటిసి సైదులు, సురగాని రాంబాబుగౌడ్, సంపెట ఉపేందర్‌గౌడ్, పెరుగు సురేష్ యాదవ్, మాదగోని నరేందర్‌గౌడ్, నేరటి మల్లేష్ యాదవ్, వెంకయ్య పాల్గొన్నారు.

# కార్మికులకు సంఘీభావం తెలిపిన జిల్లా రైతు సంఘం



బోనకల్ ప్రభాతవార్త:

9వ రోజు కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల దీక్షను శుక్రవారం జిల్లా రైతు సంఘం నాయకులు సందర్శించి సంఘీభావం తెలియజేశారు. రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదిలేని రమేష్, బొంతు రాంబాబు మాట్లాడుతూ.. న్యాయమైన పంచాయతీ కార్మికుల డిమాండ్స్‌ని వెంటనే పరిష్కరించాలని, ప్రభుత్వం ఇన్ని రోజులు తాత్సారం చేయకూడదని, మరికొన్ని రోజులు సమ్మె కొనసాగితే గ్రామాలన్నీ కంపకొడతాయని, అక్కడ వరకు రాకుండా కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘీభావం తెలిపిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతల చెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరావు, ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, జడ్పీటిసి సుధీర్‌బాబు, ఎంపీటీసీలు జొన్నలగడ్డ సునీత, కందిమల్ల రాధ, సిపిఎం మండల కమిటీ సభ్యులు ఏడు నూతల లక్ష్మణరావు, నోముల పుల్లయ్య, గుగులోతు పంతు, గుడురి ఉమ, బంధం శ్రీనివాస్, పిల్లలమర్రి అప్పారావు, కందికొండ శ్రీను, దొప్ప కొరివి, కిలారు సురేష్, తుళ్లూరు రమేష్, శాఖ కార్యదర్శి బండి శ్రీను, డాక్టర్ గోపి, హరికిషన్‌రావు, దొండపాటి సత్యం, తాళ్లూరి బాబు, ఏసుపోగు బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వోకి గిరిజన సంఘం వినతిపత్రం



బోనకల్ ప్రభాతవార్త:

ఎన్నో ఏళ్లుగా గిరిజనులు సాగు చేసుకుంటున్నా బంజరాయి భూములకు ఇంతవరకు ప్రభుత్వం పట్టాలు అందజేయలేదని, గిరిజనుల వివిధ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, గిరిజన సంఘం ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు పంతు శుక్రవారం గిరిజన సమస్యలు వివరిస్తూ ఎమ్మార్వోకి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు బానోతు నాగేశ్వరరావు, లావూరి వెంకటేశ్వర్లు, గుగులోతు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో ఆఫీస్ వద్ద రైతుల ధర్నా




బోనకల్ ప్రభాతవార్త:

బోనకల్ మండల రైతు సంఘం ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి జిల్లా రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చే ముందు వాగ్దానం చేసిన రూ.1లక్ష రుణమాఫీని ఇంతవరకు చేయలేదని, మొక్కజొన్న పంట నష్టపరిహారాన్ని ఇంతవరకు చేయలేదని, మొక్కజొన్న పంట నష్టపరిహారాన్ని చెల్లించడంలో అనేక అవకతవకలు జరిగాయ, నిజంగా నష్టపోయిన రైతులకు సరైన నష్టపరిమారం ఇవ్వలేదని, మండల వ్యవసాయ అధికారులు మరోసారి సర్వే చేసి వాస్తవంగా నష్టపోయిన వారికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మార్వోకి రైతు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చింతలచెరువు కోటేశ్వరావు, దొండపాటి నాగేశ్వరావు, ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, కళ్యాణపు శ్రీనివాస్, బత్తిన రాంబాబు, గుద్దూరి వెంకట నరసయ్య, ఉన్నం వెంకటేశ్వర్లు, నల్లమోతు నాగేశ్వరావు, గుగులోతు పంతు, బానోతు నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.




# ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం విజయవంతం



ఎర్రుపాలెం ప్రభాతవార్త:

మండల పరిధిలోని బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిధిలోని భీమవరం గ్రామంలో ఆయుర్వేద వైద్యులు డాక్టర్ వెంకటలాల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని జెడ్పీటీసీ శీలం కవిత, సర్పంచ్ శీలం జయలక్ష్మి సంయుక్తంగా ప్రారంభించారు. దీనిలో భాగంగా దీర్ఘకాలిక వ్యాధులైన షుగర్, బీపీ, కాళ్ళ నొప్పులు, కీళ్ళ నొప్పులు, ఆస్తమా, చర్మరోగాలు, పైల్స్, వంటి వ్యాధులతో బాధపడుతున్న 62 మందిని పరీక్షించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. దీనితో పాటు ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ అశోక్, ఏఎన్ఎం ఇందిర ఫార్మసీస్ట్ శ్రీను, అసిస్టెంట్ సాయిబాబు, ఆశా కార్యకర్తలు వెంకట రావమ్మ, రాధ, వెంకటరమణ, బాయమ్మ, కృష్ణమ్మ, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



ఎర్రుపాలెం ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న పారిశుద్ధ్య కార్మికుల ధర్నాలో భాగంగా ఎర్రుపాలెం మండల కేంద్రంలో ధర్నాను ఉద్దేశించి శుక్రవారం టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు అనుమోలు కోటేశ్వరరావు, అధ్యక్షులు బండారు నాగరాజు మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం నియమించిన కమిటీ జీవితాలను వెంటనే చెల్లించాలని, వారికి హెల్త్ కార్డులు ఇవ్వాలని సెలవు దినాలు ఇవ్వాలని, వారికి యూనిఫామ్ ఇవ్వాలని గ్రామాల్లో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉన్నటువంటి వారికి సదుపాయాలు కల్పించినట్లయితే గ్రామాలు నిత్యం పారిశుధ్యంతో కళకళలాడుతాయి కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వారి డిమాండ్లను నెరవేర్చాలని వారు కోరారు. ఈ ళశిబిరంలో టీఎస్ యుటీఎఫ్ ఉపాధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు, కోశాధికారి లంక నాగేశ్వరరావు, నాయకులు నీలం అజయ్‌కుమార్, డి.మహేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 17న జిల్లా కలెక్టరేట్ల వద్ద జరిగే ధర్నాలు

బోనకల్ ప్రభాతవార్త:

గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 17వ తేదీన ఖమ్మం కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నా విజయవంతం చేయాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు, బిసి వెల్ఫేర్ రాష్ట్ర కోకన్వీనర్ లెవింగ్ స్టన్ శుక్రవారం బోనకల్‌లో జరిగిన గురుకుల ఉపాధ్యాయుల సమావేశంలో ఉపాధ్యాయ లోకానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల అధ్యక్షులు బి.ప్రీతం, మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, మండల ఉపాధ్యక్షులు చంద్రప్రసాద్, చిన్న రంగారావు తదితరులు పాల్గొన్నారు.




## ఒడ్డుగూడెం పంచాయతీలో డ్రైడే

ఇల్లెందు రూరల్, జూలై 14 - (ప్రభాతవార్త):



మండలంలోని ఒడ్డుగూడెం గ్రామ పంచాయతీలోని పలు గ్రామాలను డాక్టర్ లలిత తమ బృందంతో సందర్శించారు. సీజన్‌లగా వచ్చే జ్వరాలు, అంటువ్యాధులు ప్రబలకుండా గ్రామల్లోని ప్రజలు శుభ్రత పాటించి ప్రజలకు అవగాహన సదస్సును ఏర్పాటు చేస్తూ పలు వీధి రోడ్లను పరిశీలిస్తూ నీరు నిలబడే గుంటల నుంచి బురద నీరుగా ఏర్పడి వాటిపై దోమలు గుడ్లు పెట్టి జ్వరాలకు బారిన ప్రజలు పడకుండా ఉండాలని గ్రామ పంచాయతీ సర్పంచ్ చాట్ల భాగ్యమ్మను పంచాయతీ సెక్రటరీ మల్లేష్‌ను తగు సూచనలతో శుభ్రత పాటించాలని ప్రజలకు అందుబాటులో ఉంటూ బ్లీచింగ్‌ను చెల్లించే పద్దతిని పంచాయతీ సిబ్బందికి సూచనలు ఇవ్వాలని చెప్పారు. ఎంఎల్‌హెచ్‌పీ రూపా, సాధు, కే లక్ష్మీ, భద్రం, బాలాజీ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## కుర్వాపల్లికొత్తూరులో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం

అశ్వాపురం,జూలై14,(ప్రభాతవార్త):



తుమ్మలచెరువు పంచాయతీలోని కుర్వాపల్లికొత్తూరులో శుక్రవారం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యులు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో వైద్యులు గుమ్మడి అరుణ,ఎం పావని రోగులను పరీక్షించి మందులను అందజేశారు. రోగులకు ఆయుర్వేద జీవనశైలి, ఔషధాల విశిష్టతను తెలియజేసే కరదీపికలను అందజేశారు. వాతావరణ మారు ఏలలో శారీరకంగా సంభవించే వ్యాధులగురించి వారికి వివరించారు. శిబిరంలో ఆయుష్ పారా మెడికల్ స్టాఫ్ జి రాధిక,ఎఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఈ నెల18న తుమ్మలచెరువు అభయాంజనేయస్వామికి అభిషేకం

అశ్వాపురం,జూలై14,(ప్రభాతవార్త):



ఈ నెల18న (మంగళవారం)మండల ప్రధాన సాగునీటివనరైన తుమ్మలచెరువు కట్టపై వున్న శ్రీ అభయాంజనేయస్వామికి అభిషేకం జరిపాలని మరియు 20న కట్టమైసమ్మకు మేకపోతుల మొక్కుతీర్చేందుకు మొండికుంట గ్రామస్తులు తీర్మానం చేశారు. శుక్రవారం సర్పంచ్ మద్ది మల్లారెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన గ్రామపెద్దలు,అఖిలపక్ష నాయకుల సమావేశంలో పై విధంగా తీర్మానం చేశారు .గ్రామరైతులు ,రైతుకూలీలు,వ్యవసాయ కార్మికులు,యువత హాజరై తుమ్మలచెరువు వద్ద జరిగే కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## పాతపెన్షన్ సాధన
### సంకల్ప రథయాత్ర విజయవంతం చేయండి

కరకగూడెం,(ప్రభాతవార్త):



పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రలో భాగంగా ఏహెచ్ఎస్ కరకగూడెం జడ్పిఎస్ఎస్,భట్టుపల్లి,జడ్పిఎస్ఎస్,కరకగూడెం పాఠశాలల్లో పోస్టర్ శుక్రవారం ఆవిష్కరించడం జరిగింది.భద్రాద్రి కొత్తగూడెం కేంద్రంలో ఈనెల 19.వ తేదీన పోస్ట్‌ఆఫీస్ సెంటర్ నుంచి కొత్త కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించనున్న బైక్ ర్యాలీలో ఉద్యోగా,ఉపాధ్యాయులు అధిక సంఖ్యలోపాల్గొని విజయవంతం చేయాలని కరకగూడెం మండల అధ్యక్షులు వి కిరణ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి సురేష్,యం రవి,డి జగన్,బి మదార్‌నాయక్,పి గంగరాజు బి రాము తదితరులు పాల్గొన్నారు..

## ఒలింపిక్స్‌కు పిఈటిగా ఎంపికైన రాజేందర్

ఇనుగుర్తి, జూలై 14,(ప్రభాతవార్త)

ఆగస్టు 29నుండి సెప్టెంబర్ 2వరకు ఫ్రాన్సు లో నిర్వహించే ప్యార ఒలింపిక్స్ కు షటిల్ బ్యాడ్మింటిన్ క్రీడకు టెక్నికల్ అఫిషియల్‌గా ఇనుగుర్తి జడ్పిఎస్ఎస్ పాఠశాల పిఈటి కొమ్ము రాజేందర్ ఎంపికైనట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యాడ్మింటిన్ అసోసియేషన్ అధ్యక్షులు డా.రమేష్ కుమార్,కార్యదర్శి డా.రమేష్ రెడ్డిలు తెలిపారు.కాగ ఒలింపిక్స్ కు పిఈటిగా ఎంపిక కావడం పట్ల పిఈటి రాజేందర్‌ను పలువురు అభినందిస్తున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నెల్లికుదురు, జూలై 14, (ప్రభాతవార్త)

మండలంలోని రాజులకొత్తపెల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన యడమాల శ్రీపాల్‌రెడ్డి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మహబూబాద్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ మురళినాయక్ పార్టీ శ్రేణులతో కలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి,కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి ఎల్లవేళల అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సత్యపాల్‌రెడ్డి,కాచికల్ గ్రామపార్టీ అధ్యక్షులు ఇట్టి దేవేందర్‌రెడ్డి,పిఏసిఎస్ డైరెక్టర్ బాలాజీ నాయక్, మండల నాయకులు గంగిడి ఎల్లారెడ్డి,మాజీ గ్రామపార్టీ అధ్యక్షులు కొంద వెంకటనర్సయ్య, బొల్లంపల్లి వెంకన్న,తూల్ల వెంకన్న, యూత్ మండల అధ్యక్షులు గోగుల అశోక్,మద్ది రాజేష్, శ్రీనివాస్, వీరభద్ర,దేవేందర్, దేగల మల్లయ్య, రాంమూర్తిలతోపాటు పలువురు నాయకులు,గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో ఉజ్వల భవిష్యత్

నర్సింహులపేట, జూలై 14,(ప్రభాతవార్త)

క్రీడల్లో రాణించిన వారికి ఉజ్వల భవిషత్ ఉంటుందని బిఆర్ఎస్ జిల్లా నాయకులు యాదగిరిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఎంపిడిఒ కార్యాలయంలో కొమ్ములవంచ గ్రామానికిచెందిన సుమన్ హైద్రాబాద్‌లోని సాయి ఎక్సిలెన్సి అకాడమికి ఎంపిక కావడంతో బిఆర్ఎస్ నాయకులు కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కబడ్డీ క్రీడాకారుడు తోట సురేష్, వైస్ ఎంపిపి దేవేందర్ నాయక్, సర్పంచ్,ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు మేర్గు శంకర్,రవి కుమార్,సర్పంచ్‌లు వెంకటేశ్వర్లు,సురేష్,సీతారాం నాయక్,ఎంపిటిసిలు అనిల్, మధు నాయకులు సత్తిరెడ్డి, వంశీ,లింగన్న, వెంకన్న, రామన్న, ఉదయ్,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## కన్నులపండువగా చండిక అమ్మవారికి పంచామృతాభిషేకం

పాలకుర్తి, జూలై 14 (ప్రభాతవార్త :



మండలకేంద్రంలోని స్వయంభువు శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శుక్రవారం శ్రీచండికాదేవికి శ్రీసూక్త విధానేన పంచామృతాభిషేకం, పట్టువస్త్రాలతో సుగంధ ద్రవ్యాలతో విశేష అలంకరణ, శ్రీలలితా సహస్రనామ పారాయణం, నీరాజన మంత్రపుష్పములు, తీర్థప్రసాద వితరణ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## మంత్రి ఎర్రబెల్లిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రజాప్రతినిధులు

కొడకండ్ల, జూలై 14 (ప్రభాతవార్త :



అమెరికా పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు వచ్చిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్ లో శుక్రవారం జడ్పీటీసీ కెలోతు సత్తెమ్మ-బిక్షపతినాయక్, గిర్నితండా సర్పంచ్ రాజుకుమార్, కెలోతు ప్రవీన్‌నాయక్, వీరన్న నాయక్, నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు.

## బాధిత జీపీ కార్మికుని కుటుంబానికి పదివేల ఆర్థికసాయం

స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 14 (ప్రభాతవార్త :

మండలంలోని చాగల్లు గ్రామపంచాయతీ కార్మికుడు ఆసారపు గట్టయ్య అనారోగ్య కారణాలతో గురువారం రాత్రి మృతిచెందాడు. ఈసందర్భంగా శుక్రవారం కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోగుల సారంగపాణి, గట్టయ్య పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేసి రూ.10వేలు ఆర్థికసాయం అందచేశారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ పొన్న రజిత రాజేష్, టీఆర్ఎస్ నాయకులు కనకం గణేష్, బూర్ల రవి, భాస్కుల సామేల్, సమ్మయ్య, పొన్న రాజేష్; ఆకుల నాగరాజు, కాంగ్రెస్ నాయకులు చేపూరి ప్రభాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## టెండర్‌దారుల నుండి ధరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం (ప్రభాతవార్త):

భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఐటీడీఏ పరిధి నందు గల చర్ల మండలంలోని 36 అంగన్వాడీ సెంటర్‌కు డిజిటల్ పరికరాలు, ఆట వస్తువులు సమకూర్చుట కొరకు ఆసక్తి, అనుభవం కలిగిన సంస్థల నుండి టెండర్ల ద్వారా దరఖాస్తులు కోరుతున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అంగన్వాడీ సెంటర్లను డిజిటలన అంగన్వాడీ సెంటర్లుగా ఆధునీకరించుట కొరకు జీఎస్టి నెంబరు, బ్యాంక్ ఖాతా కలిగిన అన్ని జిల్లాలకు చెందిన వారు ఈ టెండర్లలో పాల్గొనవచ్చు అని ఆయన అన్నారు. కావున ఆసక్తిగల టెండర్ దారులు, కార్యనిర్వాహక ఇంజనీర్ గిరిజన సంక్షేమ శాఖ ఐటీడీఏ భద్రాచలం వారి కార్యలయం నుండి ఈనెల 19 నుండి 21వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దీనికి సంబంధించిన టెండర్ షెడ్యూల్స్ పొందవచ్చునని, షెడ్యూల్ ధర రూ.2వేలు, ధరావతు సొమ్ము అరవై వేలు కార్యనిర్వాహక ఇంజనీర్ గిరిజన సంక్షేమ శాఖ, ఐటీడీఏ భద్రాచలం వారి పేరు మీద, ఎస్బిఐ, పీఓ, ఐటీడీఏ, భద్రాచలం బ్రాంచ్ నందు చెల్లుబాటు అయ్యే విధంగా డిమాండ్ డ్రాఫ్ట్ తీయాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం మినహాయించి చెల్లింపు విడుదల చేయబడును అని అన్నారు. పూర్తి చేసిన టెండర్ షెడ్యూల్ ఈనెల 24వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు కార్యనిర్వాహక ఇంజనీర్ గిరిజన సంక్షేమ శాఖ ఐటీడీఏ భద్రాచలం వారి కార్యాలయం నందు సమర్పించాలని, టెండర్ బాక్స్ ను అదే రోజు సాయంత్రం ఐదు గంటలకు టెండర్ దారుల సమక్షంలో తెరిచి తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.

# జీవో 60 ప్రకారం కార్మికుల వేతనాలు అమలు చేయాలి

**- జీవో 51ను తక్షణమే రద్దు చేయాలి**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్**



*సుజాతనగర్, జూలై 14 - ప్రభాతవార్త:* గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతన చట్టం కింద జీతాలు చెల్లించాల్సి ఉందని, కార్మికుల వేతనాల పెంపు కోసం జీవో 60ని పకడ్బందీగా అమలు చేయాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. శుక్రవారం సుజాతనగర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెలో పాల్గొని సంఘీభావం తెలిపారు. కార్మకుల పని భారం పెంచే జీవో 51ని వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికులకు ఈపీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం కలిపించాలని, 11వ పీఆర్సీ ప్రకారం రూ.19,500 కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ జేఏసీ నాయకులను చర్చలకు పిలిచి వారికి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని కోరారు. జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్‌రావు, సాయి, వంగా రవిశంకర్, తుమ్మ వంశీ, పోలే కనకరాజు పాల్గొన్నారు.

## దళితబంధులో మాలలకు సమన్యాయం కావాలి

**- మాలమహానాడు ఆధ్వర్యంలో ఒకరోజు నిరసన దీక్షా**



*కొత్తగూడెం టౌన్, జూలై 14 - ప్రభాతవార్త:* దళితబంధు పథకంలో మాలలకు సమన్యాయం కావాలని డిమాండ్ చేస్తూ జాతీయ మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక పోస్టాఫీస్ అంబేద్కర్ సెంటర్‌లో ఒకరోజు నిరసన దీక్షా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళితబంధులో మాలలక ప్రాధాన్యత కలిపించి మూడో విడత దళితబంధు 50 శాతం మాలలకు కేటాయించాలని, రెండో విడత దళితబంధులో మాలలకు అన్యాయం జరిగిందని అన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ రాము, దాసరి అశోక్, కల్పన, రవి కిరణ్, సంతోష్ కుమార్, సంపత్, ఒడెలు, బడుగు భాస్కర్‌రావు, రాజేష్, విజయలక్ష్మీ, రమాదేవి, స్వర్ణలత, నరేందర్, మోహన్‌రావు, రామస్వామి, సతీష్, మోహన్, మూర్తి, సోమరాజు, కార్తీక్, ప్రవీణ్, కిరణ్, సోను, దేవా తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె

*ములకలపల్లి, జూలై 14 ప్రభాతవార్త :* ములకలపల్లి మండలంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ ఉద్యోగ కార్మికసంఘం జేఏసీ నాయకులు ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికుల సమస్యలపై చేస్తున్న సమ్మె 9వ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా శుక్రవారం ప్రజాప్రతినిధులకు సమ్మెలో డిమాండ్లు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం కోఆప్షన్ సభ్యులు జబ్బార్, వైస్ ఎంపీపీ కొదుమూరి పుల్లారావు ఆధ్వర్యంలో కార్మికులకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు మెహరామణి, నూపా సరోజిని, తాటి తులసి, ఎస్.సునీత, వీవోల సంఘం కనకమహాలక్ష్మి, ఎం.మహాలక్ష్మి, విజయ్, ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ, సీపీఎం పాల్వంచ మండల కార్యదర్శి కాండబోయిన వెంకటేశ్వర్లు, సీపీఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## వీధి స్తంభాలు ఏర్పాటు చేయాలని ఏఈని కలిసిన టీపీసీసీ సభ్యురాలు వగ్గెల పూజ

**-రహదారులు, డ్రైనేజీలు నిర్మించాలని సర్పంచ్‌కు ఫోన్**



*ములకలపల్లి, జూలై 14 ప్రభాతవార్త :* ములకలపల్లి పంచాయతీ విజయపురి కాలనీలో టీపీసీసీ సభ్యురాలు వగ్గెల పూజ శుక్రవారం పర్యటించారు. అక్కడ కాలనీవాసులు సమస్యలు వివరించడంతో వీధి స్తంభాలు లేక వీధిలైట్లు అమర్చకపోవడంతో స్థానికులు, చిన్నారులు ఇబ్బందుల పాలవుతున్నారని గుర్తించి ఈ విషయాన్ని ఏఈ లక్ష్మీనరసింహను మర్యాదపూర్వకంగా కలిసి సమస్య వివరించి సమస్య పరిష్కరించాలని కోరారు. అనంతరం రోడ్డు, డ్రైనేజీలు లేక మంజూరు అయినా పనులు చేయకుండా వర్షాకాలంలో ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు చెప్పడంతో సర్పంచ్‌కు వగ్గెల పూజ ఫోన్ చేసి సమస్య పరిష్కరించాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొప్పుల రాంబాబు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పాలకుర్తి రవి, బుగ్గారపు సత్యనారాయణ, జహీర్, కొండ్రు భాస్కర్, కారం రాజు, వార్డుసభ్యులు రమాదేవి, బూసి పాండురంగ, మండలపల్లి వార్డుసభ్యులు సిరినేని వెంకయ్య, ఎస్సీ సెల్ దమ్మపేట మండల అధ్యక్షుడు తిరుపతిరావు, అశ్వారావుపేట యువ నాయకులు దాసరి రవి, గ్రామమహిళలు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లు ఎత్తు పెంచాలని నిరసన



*చంద్రుగొండ, జూలై 14 - ప్రభాతవార్త:* మండల కేంద్రం చంద్రుగొండలోని జూలూరు పాడు రోడ్డుకు ఇరువైపులా ఉన్న సీసీ రోడ్ల ఎత్తు పెంచాలని వరద బాధితులతో కలిసి సీపీఎం నాయకులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి ఇండ్లలోకిపెద్ద ఎత్తున వరదనీరు నిలిచిన విషయం విధితమే. ఈ క్రమంలో సీపీఎం నాయకులు వరద బాధితులను పరామర్శించారు. ముందు చూపు లేకుండా లోతట్టులో సీసీ రోడ్ల నిరానమణాలు చేయడం మా పాలిట శాపంగా పరిణమించిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపాటి వర్షం వచ్చినా ఇండ్లలోకి నీళ్ల చేరుతున్నాయని వాపోయారు. మరోవైపు డ్రైనేజీ నిర్మాణాలు లేకపోవడం వరదనీరు బయటకు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో చినుకు పడితే భయపడాల్సిన పరిస్థితి నెలకొందని బాధితులు ఆందోళన చెందారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సత్వరమే స్పందించి చర్యలు చేపట్టాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పెద్దిని వేణు, రాయి రాజా, విప్పర్ల వెంకటేశ్వర్లు, బీజేపీ మండల అధ్యక్షుడు భోగి కృష్ణ పాల్గొన్నారు.




## జయశంకర్ గ్రౌడ్ విస్తరణ పనుల పరిశీలన



*కొత్తగూడెం, జూలై 14 - ప్రభాతవార్త:* కార్మిక ప్రాంతమైన రుద్రంపూర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ గ్రౌండ్‌లో జరుగుతున్న విస్తరణ పనులను టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పరిశీలించారు. గ్రౌండ్ చుట్టూ లైటింగ్ టవర్స్ కోసం గతంలో జీఎంను అడగటం జరిగింది. వారు సానుకూలంగా స్పందించి టవర్స్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని, గ్రౌండ్ చుట్టూ లైటింగ్ టవర్స్ వేసే క్రమంలో కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, వర్క్‌షాప్ హెచ్‌వోడీ టి.శ్రీకాంత్, సర్వే ఆఫీసర్, సివిల్ సూపర్‌వైజర్లు, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు. గ్రౌండ్‌లో లైటింగ్ టవర్స్ ఏర్పాటు చేస్తున్నందుకు జీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిమ్మల రాజు, వర్క్‌షాప్ ఇంజనీర్లు ఉపేందర్‌బాబు, అనీల్, పిట్ సెక్రటరీ ఎండీ సత్తార్‌పాషా, సుద్దాల నర్సింగం, సివిల్ సూపర్‌వైజర్లు బెనహర్, దుర్గాప్రసాద్, సర్వేటీం సుబ్రహ్మణ్యం, కుంట్ల శంకర్, ఆలం హానోక్‌రాజ్, వినయ్, నాగభూషణం, భాస్కేర్, మురళీ, క్రీడాకారులు పాల్గొన్నారు.

## మహంకాళి అమ్మవారి పూజలో పాల్గొన్న కోనేరు చిన్ని



*కొత్తగూడెం, జూలై 14 - ప్రభాతవార్త:* మున్సి పాలిటీ పరిధిలోని బూడిదగడ్డలో ఉన్న శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ (చిన్ని) పాల్గొని పూజలు చేశారు. 1963లో పాసి కులస్తులచే నిర్మించబడిన మహంకాళి అమ్మవారి ఆలయంలో ఆషాడమాసం బోనాల కార్యక్రమంలో భాగంగా రథోత్సవం జరిగిందని ఆలయ పూజారి నరేంద్ర భవాని స్వామి ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు. బీజేపీ నాయకులు లక్ష్మణ్, ఆకుల నాగేశ్వరరావు, జోగు ప్రదీప్‌కుమార్, జోగు రమాదేవి, నరేందర్‌బాబు, హరిహరన్ యాదవ్, సుద్దాల శంకర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మిడ్డేమీల్ వర్కర్స్ మోకాళ్లపై కూర్చొని నిరసన

*కొత్తగూడెం టౌన్, జూలై 14 - ప్రభాతవార్త:* తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన వర్కర్లకు ఇచ్చిన వేతనం రూ.3 వేలు పెంపు హామీ అమలు కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వంట కార్మికులు గత ఐదు రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరసనలో భాగంగా 5వ రోజు మధ్యాహ్న భోజన వర్కర్లు మోకాళ్లపూ కూర్చొని తమ నిరసన తెలిపారు. విజయలక్ష్మీ, యూసుఫ్, ప్రభావతి, మంగ, లక్ష్మీ, క్రాంతి, వెంకటమ్మ, భాగ్యమ్మ పాల్గొన్నారు.



# ఘనంగా మహంకాళి అమ్మవారి బోనాల జాతర





- పట్టణంలో భారీ ఊరేగింపు

కొత్తగూడెం మున్సిపాలిటీ, ప్రభాతవార్త: మున్సిపాలిటీ పరిధిలోని బూడిదగడ్డలో ఉన్న శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయంలో ఆషాడమాసం సందర్భంగా బోనాల జాతర కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. శుక్రవారం నాడు అమ్మవారి ఆలయ పూజారి నరేంద్ర భవాని ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. 1963లో పాసి కులస్తులచే నిర్మించబడిన మహంకాళి అమ్మవారి ఆలయంలో ఆషాడమాసం బోనాల జాతరను ప్రతీ ఏడాది అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం అమ్మవారి రథోత్సవం నిర్వహించారు. కొత్తగూడెం పట్టణ పురవీధుల్లో అమ్మవారి వేషధారణలు ప్రత్యేక అకర్షణగా నిలిచాయి. డప్పువాయిద్యాల నడుమ ఈ ఊరేగింపు కొనసాగింది.



## ఈపీ ఆపరేటర్ల పదోన్నతికి ఇంటర్వ్యూలు

మణుగూరు, ప్రభాతవార్త, జులై 14 ః

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-2 బేస్‌వర్క్‌షాపు నందు శుక్రవారం కొత్తగూడెం డివిజన్‌స్థాయిలో విధులు నిర్వహిస్తున్న సీగ్రేడు ఈపీ ఆపరేటర్లకు బీగ్రేడు ఈపీ ఆపరేటర్లుగా పదోన్నతికోసం ఇంటర్వ్యూలు నిర్వహించారు. మణుగూరు, సత్తుపల్లి, కొత్తగూడెం, ఇల్లందు ఏరియాల్లో పనిచేస్తున్న మూడు సంవత్సరాలు పూర్తిచేసి ధరఖాస్తు చేసుకున్న సీగ్రేడు ఈపీ ఆపరేటర్లకు మౌఖిక, రిటన్, ప్రాక్టికల్ టెస్టులు నిర్వహించి ఇంటర్వ్యూలో ఉత్తీర్ణత సాధించిన ఆపరేటర్లకు పదోన్నతి కల్పించనున్నట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. ఏరియా ఎస్వోటూ జీఎం ఆధ్వర్యంలో 22మందికి ఇంటర్వ్యూలు నిర్వహించి కంపెనీ నిబంధనలకు అనుగుణంగా టెస్టులలో ప్రతిభ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేసి పదోన్నతి సమాచారాన్ని త్వరలో అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ దాసరి రాజశేఖర్, సీహెచ్ వెంకటేశ్వర్లు, సింగు శ్రీనివాస్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐటీఐలో రెండో విడత కౌన్సిలింగ్‌కు దరఖాస్తుల ఆహ్వానం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 14 - ప్రభాతవార్త:

జిల్లాలోని విద్యార్థులకు ఆగస్టు 2023-24 విద్యా సంవత్సరానికి లభ్యమగు వివిధ ట్రేడ్‌లకు ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐలలో ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, టర్నర్, మెషినిస్టు, కోప ( కంప్యూటర్ కోర్సు), డీఎం సివిల్, వెల్డర్, డీఎం మెకానిక్, ఎలక్ట్రానిక్ మెకానిక్, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్, డ్రస్ మేకింగ్, మెకానిక్ డీజిల్, వైర్‌మెన్, కటింగ్ అండ్ స్వీయింగ్, ట్రేడ్‌లలో రెండోసారి ప్రవేశం పొందకోరు విద్యార్థులు వివిధ ట్రేడ్‌లలో ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 31వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని, పదవ తరగతి, 8వ తరగతి పాసైన విద్యార్థులు ఐటీఐ కోర్సుల్లో ప్రవేశాలకు ధరఖాస్తు చేసుకోవడానికి 1.8.2023 నాటికి 14 సంవత్సరాలు నిండిన వారు అర్హులు అపై ఏ వయస్సు వారైనా ధరఖాస్తుకు అర్హులే అని తెలిపారు. ముందుగా తమ ఒరిజినల్ సర్టిఫికెట్‌లను స్క్యాన్ చేసి వాటిని పైన సూచించిన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని చెప్పారు.



## సిటీ స్టైల్ జిమ్‌కు జాతీయ స్థాయిలో రెండు బంగారు పతకాలు

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:

ఈనెల 12 నుంచి 16 వరు విజయనగరం జిల్లా రాజాంలో జరుగుతున్న జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్‌కు రెండు బంగారు పథకాలు వచ్చినట్లు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారులు 83 కేజీల విభాగంలో(మాస్టర్ 4) మహమ్మద్ అబ్బాస్, బంగారు పతకం, 105 కేజీల విభాగంలో(మాస్టర్ 4), గాలి రామ్మోహన్‌రావు, బంగారు పతకం సాధించినట్లు వివరించారు. ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులు మాట్లాడుతూ.. కోచ్ జీవి రామిరెడ్డి కఠోర శిక్షణ వలనే ఈ విజయం సాధించడం సాధ్యమైందని క్రీడాకారులు పేర్కొన్నారు. గెలుపొందిన క్రీడాకారులు గతంలో జిల్లా, రాష్ట్ర , జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో సత్తా చాటినట్లు కోచ్ జీవి రామిరెడ్డి తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారులను, రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ ఉపాధ్యక్షులు, వి.మల్లేష్, జిల్లా పవర్ లిఫ్టింగ్ జిల్లా ఉపాధ్యక్షులు, లాయర్ తిరుమలరావు, పట్టణంలోని పలు క్రీడా సంఘాలు, పలువురు రాజకీయ నాయకులు, సిటీ స్టైల్ జిమ్ విద్యార్థులు అభినందించడం జరిగింది.

## కొత్తగా పోడు కొడితే పట్టాలు వస్తాయన్నది అవాస్తవం

- అడవులను నాశనం చేస్తే చర్యలు కఠినం

- ఎఫ్‌డీవో అప్పయ్య



చంద్రుగొండ, జూలై 14 - ప్రభాతవార్త:

కొత్తగా పోడు కొడ్తే పట్టాలొస్తాయన్నది అవాస్తవమని ఫారెస్టు డివిజనల్ అధికారి అప్పయ్య అన్నారు. మండల కేంద్రం చంద్రుగొండలోని ఫారెస్టు రేంజి కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. ఇకపై రిజర్వు ఫారెస్టును పోడు పేరిట నాశనం చేస్తే చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. అడవిని నాశనం చేసే వారి ప్రోత్సహించే వారి పేర్ల జాబితా ఇప్పటికే రూపొందించామన్నారు. వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు దక్కకుండా జిల్లా కలెక్టర్‌కు నివేదిక ఇస్తామన్నారు. వారిపై బైండోవర్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పోడు భూములకు నిబంధనల ప్రకారం సర్వే చేసి అర్హులకు పట్టాలు పంపిణీ కార్యక్రమం జరిగిన విషయాన్ని ప్రస్తావించారు. తిప్పనపల్లి నరగామ శివారులోని నాలుగు ఎకరాల్లో ప్లాంటేషన్ ధ్వంసం చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని, నింధితులను గుర్తించే ప్రక్రియ నడుస్తుందని, వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఎఫ్‌డీవో వెంట రేంజి ఇంచార్జి ఎఫ్‌డీవో ప్రసాదరావు పాల్గొన్నారు.

## నాణ్యమైన వస్తువులను, ఆహార పదార్థాలను కమిటీ ద్వారా ఎంపిక

-ఐటిడిఏ ఏపీవో డేవిడ్‌రాజ్



భద్రాచలం ప్రభాతవార్త:

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు, మెనూ ప్రకారం పౌష్టికారమైన ఆహారం అందించడానికి, నాణ్యత గల వస్తువులను కమిటీ ద్వారా ఎంపిక చేసి సరఫరా చేయడం జరుగుతుందని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్, ఇన్చార్జి డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డేవిడ్ రాజ్ అన్నారు. శుక్రవారం డిఎం జిసిసి కార్యాలయంలో పాఠశాలలకు సరఫరా చేసే బియ్యం, పప్పులు, నూనెలు, ఇతర సామాగ్రి ఫుడ్ క్వాలిటీ కమిటీ సభ్యుల సమక్షంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలకు సరఫరా చేసే నిత్యవసర వస్తువులతో పాటు బియ్యం, పప్పులు, నూనెలు, కాస్మోటిక్స్ సామాగ్రి, టెండర్ల ద్వారా నాణ్యమైన, మన్నికైన సామానులు, కమిటీ సభ్యుల సమక్షంలో శాంపిల్స్ ప్రకారము ఎంపిక చేసినవి సదరు టెండర్దారులు వాటినే సరిపరా చేస్తున్నది, లేనిది ముందుగా ఫుడ్ క్వాలిటీ కమిటీ సభ్యులు పరిశీలించిన తర్వాతనే పాఠశాలలకు సరిపడా చేయడం జరుగుతున్నదని అన్నారు. వ్యాపారులు టెండర్లలో చూపిన శాంపిల్ ప్రకారము ఆ వస్తువులు కరెక్ట్‌గా ఉన్నది, లేనిది శుక్రవారం పరిశీలించడం జరిగిందని, దీనిలో చింతపండు, జీలకర్ర నాసిరకంగా ఉండడంతో వాటిని తిరస్కరించడం జరిగిందని అన్నారు. సంబంధిత జీసీసీ మేనేజర్లు ఏజెన్సీ దారులు సరఫరా చేసిన వస్తువులను బాగా పరిశీలించాలని, ఏ మాత్రం నాసిరకంగా పాడైపోయినట్లు కనిపించిన వెంటనే కమిటీ సభ్యులకు తెలియజేయాలని, నాసిరకమైన వస్తువులు సరఫరా చేసి, పిల్లల యొక్క ఆరోగ్యాన్ని పాడు చేయకుండా చూడాలని మేనేజర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎంజిసిసి విజయ్‌కుమార్, ఏసిఎంఓ రమణయ్య, భద్రాచలం ఏటిడిఓ నరసింహారావు, జిసిసి మేనేజర్లు నర్సింగరావు, దావీదు, హెచ్‌డబ్ల్యూఓలు లక్ష్మి, అనిత, కబీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో ఎంపీ నామాను కలిసిన కొత్వాల



పాల్వంచ, జూలై 14 - ప్రభాతవార్త:

న్యూ ఢిల్లీలో విజ్ఞానయాత్ర సందర్భంగా వారం రోజులు ఢిల్లీకి వెళ్లిన సందర్భంగా పార్లమెంట్‌లో బీఆర్ఎస్ పార్టీల లోక్‌సభ నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావును డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం కొతత్వాతో పాటు నియోజకవర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కలిశారు. నామాను కలిసిన వారిలో పాల్వంచ జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, పాల్వంచ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్, పాల్వంచ ఎంపీపీ మడివి సరస్వతి, లక్ష్మీదేవిపల్లి ఎంపీపీ భూక్యా సోనా, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరాంమూర్తి, కొట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**

ఖమ్మం, జూలై 14, ప్రభాతవార్త ః




ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ శుక్రవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐడీఓసీ సమావేశ మందిరంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సమావేశంలో అట్రాసిటీ కేసుల పురోగతిపై ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, వైరా, కల్లూరు సబ్ డివిజన్ల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అంటరానితనం, మూడ నమ్మకాలు, అట్రాసిటీలపై చర్చకు కమిటీ సమావేశం ఒక మంచి వేదిక అని అన్నారు. కేసుల దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి నిర్ణీత గడువులోపు చార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేందుకు వీలుగా పకడ్బందీగా దర్యాప్తు జరిపి పూర్తి ఆధారాలను సేకరించి సకాలంలో చార్జ్‌షీట్ ఫైల్ చేయాలన్నారు. పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు సమన్వయంతో ముందుకెళ్ళాలని ఆయన తెలిపారు. సామాజిక బహిష్కరణలు విధిస్తూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. బాధితులకు ప్రభుత్వం తరుపున అందించాల్సిన ఆర్థిక సహాయాన్ని సకాలంలో అందే విధంగా చూడాలన్నారు. పెండింగ్ ట్రయల్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నట్లు తద్వారా సమస్యలు జిల్లా యంత్రాంగం దృష్టికి వచ్చి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. కమిటీలోని అనధికార సభ్యులు కూడా క్రియాశీలక పాత్ర పోషించాలని, క్షేత్రస్థాయిలో అట్రాసిటి అంశాలతో ముడిపడి ఉన్న సంఘటనల గురించి ఎప్పటికప్పుడు తమ దృష్టికి తేవాలన్నారు. ప్రతి నెల తప్పనిసరిగా గ్రామాల్లో సివిల్ రైట్స్ డే నిర్వహించేలా చూడాలని, ఈ కార్యక్రమానికి తహశీల్దార్, ఎస్‌హెచ్‌వోలు హాజరవ్వాలని ఆయన అన్నారు. 2017 నుండి ఇప్పటి వరకు 594మంది బాధితులకు రూ. 8,80,11,250ల పరిహారం మంజూరు చేసినట్లు ఇందులో 174మంది ఎస్టీ, 420మంది ఎస్సీ బాధితులు ఉన్నట్లు ఆయన అన్నారు. పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ మాట్లాడుతూ.... ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించిన ఘటనలు చోటు చేసుకున్నప్పుడు పోలీస్ శాఖ తరుపున బాధితులకు తప్పనిసరిగా పూర్తి న్యాయం జరిపించేందుకు కృషి చేస్తున్నామన్నారు. జిల్లాలో ఖమ్మం టౌన్ సబ్ డివిజన్ పరిధిలో 9, ఖమ్మం రూరల్ పరిధిలో 7, వైరా పరిధిలో 5, కల్లూరు సబ్ డివిజన్ పరిధిలో 9, మొత్తంగా 30కేసులు వివిధ దశలలో విచారణలో ఉన్నాయన్నారు. అంతకు ముందు అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళులర్పించారు. ఈ సమావేశంలో సత్తుపల్లి శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య, అదనపు కలెక్టర్ ఎన్ మధుసూదన్, జిల్లా రెవిన్యూ అధికారిణి శిరీష, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కె సత్యనారాయణ, డీటీడబ్ల్యువో కృష్ణానాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా॥ మాలతీ, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ బి వెంకటేశ్వర్లు, కల్లూరు ఆర్డీవో సూర్యనారాయణ, ఏసీపీలు ప్రసన్నకుమార్, గణేష్, బస్వారెడ్డి, రెహ్మాన్, రామానుజం, అధికారులు, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జి వీరభద్రం, జే దాస్ మహారాజ్, టి అంజయ్య, కె రాంబాబు, ఏ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






## ఇన్ఫోసిస్ క్యాంపస్‌ను సందర్శించిన ఎస్‌బీఐటీ విద్యార్థులు

ఖమ్మం (విద్యావిభాగం), జూలై 14, ప్రభాతవార్త ః

ఖమ్మంలోని ఎస్‌బిఐటీ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 43మంది విద్యార్థినీలు హైదరాబాద్‌లో ఉన్న ఇన్ఫోసిస్ క్యాంపస్‌ను టాస్క్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇండస్ట్రియల్ విజిట్‌లో భాగంగా సందర్శించారు. కంపెనీలోని కార్యకలాపాలు ఉద్యోగులు చేపట్టే ప్రాజెక్టులు, వాటి నిర్వహణపై ఇన్ఫోసిస్ కంపెనీ సీనియర్ ప్రిన్సిపల్ కన్సల్టెంట్ పిసీఎస్ నివాస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కంపెనీలోని వివిధ శాఖలను సంబంధిత ఉద్యోగులతో విద్యార్థులు చర్చించారు. ఇన్ఫోసిస్ వైస్ ప్రెసిడెంట్ మనీషాసాబు డ్రీమ్ టు రియాలిటీ అను అంశంపై విద్యార్థులకు వర్క్‌షాప్ నిర్వహించారు. అందులో భాగంగా తన అనుభవాలను విద్యార్థినులతో పంచుకున్నారు. విద్యార్థులు ఏ విధంగా సక్సెస్ సాధించాలో అను విషయాలపై సూచనలు అందించారు. తదనంతరం ఇన్ఫోసిస్ కంపెనీ సాఫ్ట్‌వేర్ డెవలప్ మెంట్ ల్యాబ్లు, టెస్టింగ్‌సెంటర్లు, ఇన్నోవేటివ్ హబ్లను కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ సవిత, ఫ్యాకల్టీ రమాదేవి విద్యార్థులతో కలిసి సందర్శించారు. ఈ అవకాశం కల్పించిన ఎస్‌బిఐటీ కళాశాల యాజమాన్యానికి టాస్క్‌ఉ ఇన్ఫోసిస్ కంపెనీకి విద్యార్థినీలు ధన్యవాదాలు తెలిపారు. ఇన్ఫోసిస్ ఇండస్ట్రియల్ విజిట్‌ను సక్సెస్సుల్లా పూర్తి చేసినందుకు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి ధాత్రి, ప్రిన్సిపాల్ డా॥ జి రాజ్‌కుమార్‌లు విద్యార్థులను, సిబ్బందిని అభినందించారు.

## విశ్వ వేదికపై ఇస్రో అద్భుతం

**చంద్రయాన్-3 ప్రయోగం విజయంతో హర్షాతిరేకాలు**

ఖమ్మం (విద్యావిభాగం), జూలై 05, ప్రభాతవార్త ః





ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రొజక్టర్ ద్వారా లైవ్ టెలికాస్ట్‌ను విద్యార్థినీలు వీక్షించారు. జాతీయ పతాక రెపరెప మధ్య చరిత్రలోనే అద్భుత దృశ్య ఆవిష్కరణను దర్శించి స్ఫూర్తి పొందారు. చంద్రాయన్ విజయవంతంతో యువత హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీలు లైవ్ ద్వారా వీక్షించి సంతోషం పొందారు. విక్రమ్ సారాభాయ్, అబ్దుల్‌కలాం వంటి మహనీయుల చేతనతో ప్రకాశిస్తున్న ఇస్రో అసాధారణ విజయాలు అబ్బురపరుస్తున్నాయని అకాడమిక్ డైరెక్టర్ వెంకటరమణ అన్నారు. సాంకేతిక విజ్ఞాన సంపద వేళ ఆస్తి అని దాని సంరక్షకులు యువతే అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా॥గోపాల్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



## సీపీఐ నాయకురాలి పార్థివదేహానికి నివాళులర్పించిన మేయర్ నీరజ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల డివిజన్ నిజాంపేట నందు నివాసం ఉంటున్న సిపిఐ పార్టీ సీనియర్ నాయకురాలు మేకలు ధనమ్మ(65) అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి బ్యాంక్ చైర్మన్ కూరాకుల నాగభూషణ, ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, నగర పాఈర్ట అధ్యక్షులు పగడాల నాగరాజు, మంత్రి పీఏ చిరుమామిళ్ళ రవికిరణ్‌లు వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పాకాల పాటి విజయ నిర్మల శేషగిరి, సిపిఐ సీనియర్ నాయకులు పోటు ప్రసాద్, జనిమియా, సలాం, సాంబశివరెడ్డి, పోటు కళావతి, ఏపురి లలిత దేవ,ఇ డివిజన్ నాయకులు ముజాహిద్, లింగరాజు, నయీమ్, నరేష్, జ్వాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులను అరికట్టాలి

**-పారిశుధ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**-23వ డివిజన్ కార్పొరేటర్ షేక్ మక్బూల్**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



వర్షాకాలంలో వ్యాపి చెందనున్న సీజన్ వ్యాధులను అరికట్టేందుకు వాటి బారిన పడకుండా తగిన చర్యేలు తీసుకోవాలని 23వ డివిజన్ కార్పొరేటర్ షేక్ మక్బూల్ అన్నారు. శుక్రవారం డ్రై డే ఫ్రై డే పురస్కరించుకొని డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు తగిన చర్యలు తీసుకున్నారు. ఇందులో భాగంగా మురుగుగుంటలలో ఆయిల్ బాల్స్ వేశారు. అదేవిధంగా డ్రైన్లలో గాబులలో నిల్వ ఉన్న నీళ్లలో లార్వా పెరగకుండా నీటిని ఖాళీ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. డివిజన్‌తోపాటు తమ ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇంటిలోని తడి చెత్త, పొడి చెత్తను సేకరించి తమ ఇండ్ల వద్దకు వస్తున్న పారిశుధ్య సిబ్బందికి అందజేయాలన్నారు. డివిజన్‌లోని ప్రజలు పారిశుధ్యం పట్ల అప్రమత్తంగా ఉండి సీజన్ వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, అంగన్వాడీ టీచర్స్, ఆర్పీలు మహేశ్వరి, రాణి, అంగన్వాడీ కార్యకర్తలు ఉమా, విజయలక్ష్మీ, ఖసిమున్, మునిసిపల్ ఎకౌంట్ ఆఫీసర్ శివలింగం జావాన్, వెంకటనారాయణ, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రంపై అవగాహన

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 14 :*
స్వయంగా ఓటువేసి అనుమానాలను నివృత్తిచేసుకునేందుకు మణుగూరు తహశీల్దార్ కార్యాలయంలో డెమో ఈవీఎంను ఏర్పాటుచేసి అవగాహన కల్పించారు. ఓటర్లకు నమూనా ఓటింగ్ (ఈవీఎం)యంత్రంపై కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్ పనిచేసే విధానంపై తహశీల్దార్ కె.నాగరాజు ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతిరోజు ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటలవరకు, ఎన్నికలు నిర్వహించేవరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతిసోమవారం పట్టణ ప్రధాన కూడళ్లలో ప్రదర్శించి అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఓటింగ్ యంత్రాలపై అవగాహన కల్గిఉండాలి

**- అఖిలపక్ష పార్టీల సమావేశంలో తహశీల్దార్ కె.నాగరాజు**

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 14 :*



ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, వీవీప్యాట్‌లపై ప్రతిఒక్కరు అవగాహన కలిగిఉండాలని మణుగూరు తహశీల్దార్ కె.నాగరాజు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రంపై అవగాహనా కేంద్రాన్ని ప్రారంభించి అనంతరం అఖిలపక్ష పార్టీల నాయకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాలమేరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం, వీవీప్యాట్‌పై ప్రజలకు, ఆయా రాజకీయపార్టీలకు అవగాహన కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ఓటర్లందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల నాయకులు పోశం నర్సింహారావు, అడపా అప్పారావు, పున్నం భిక్షపతి, లింగంపల్లి రమేష్, పీకా మల్లికార్జున్, ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భవిత స్కూలుకు మరమ్మత్తులు చేయాలి

**- ప్రభుత్వవిప్ రేగాకు ఉపాధ్యాయుల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 14 :*



మణుగూరు మండల కేంద్రంలోని భవిత దివ్యాంగుల పాఠశాలకు మరమ్మత్తులు చేయాలని కోరుతూ పాఠశాల ప్రత్యేక ఉపాధ్యాయులు మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును కలిసి వినతిపత్రం అందజేసినట్లు శుక్రవారం తెలిపారు. వెంటనే స్పందించిన ప్రభుత్వవిప్ రేగా స్కూలు మరమ్మత్తులు వెంటనే చేయనున్నట్లు హామీనిచ్చారని వారు తెలిపారు. పాఠశాల ప్రత్యేక ఉపాధ్యాయులు ఎస్.నాగశ్రీ, బి.వీరుశ్యామ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు సెక్యూరిటీగార్డులకు ఉచితమెడికల్ పట్ల హర్షం

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 14 :*
సింగరేణి ప్రైవేటు సెక్యూరిటీగార్డులకు ఉచితమెడికల్, ఎంవీటీసీ శిక్షణకు ఆదేశాలు రావడంపట్ల ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంగోత్ మంగీలాల్, బి.నరేష్, రాజేష్, సుధాకర్, రాజేంద్రప్రసాద్, వీరబాబు, నారాయణ, సురేష్‌బాబు, వెంకటేష్, వీరయ్య, శ్రీను, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి ఫ్రైడే డ్రైడేగా నిర్వహించాలి

**- మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శివకుమార్**

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 14 :*



ప్రతి ఫ్రైడే డ్రైడేగా నిర్వహించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శివకుమార్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు పీహెచ్‌సీ పరిధిలోని సమితిసింగారం, సుందరయ్యనగర్ గ్రామాలలో నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు. నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని, లార్వా ఉన్నచోట యాంటీలార్వా చేయించాలని సూచించారు. ఆరోగ్య ఉపకేంద్రం నందు సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గర్భిణీస్త్రీల వివరాలు త్వరగా నమోదు చేయాలని, రక్తహీనతకు న్యూట్రీకిట్స్ అందజేయాలని, రక్తపోటు ఉన్నవారికి నెలనెలా పరీక్షలు చేసి మందులు అందజేయాలని ఆయన సూచించారు. డాక్టర్ అనీష, సీహెచ్‌వో వెంకటేశ్వరరావు, జానకీ, రాంప్రసాద్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్వోటూ జీఎంను కలిసిన ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 14 :*
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో నూతన ఎస్వోటూ జీఎంగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన వీసం కృష్ణయ్యను శుక్రవారం ఏరియా సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నాయకులు కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాకప్పి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం కేంద్రకమిటీ ప్రధాన కార్యదర్శి ఆంథోని నాగేశ్వరరావు, కాజీపేట కృష్ణ, శనిగరపు కుమారస్వామి, పసుల రమేష్, విజయేందర్, మధుసూదన్, మధుకుమార్, పాపారావు, గంగాధర్, సందీప్, ప్రమోద్, కిషోర్‌బాబు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు స్కూల్స్ ఫీజుల దోపిడీపై పోలీసులకు ఫిర్యాదు

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 14 :*



మణుగూరు మండలంలోని ప్రైవేటు స్కూలు యాజమాన్యాల ఫీజుల దోపిడీపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ ముత్యం రమేష్‌కు శుక్రవారం సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి ఫిర్యాదుచేసినట్లు తెలిపారు. మండలంలోని ప్రైవేటు పాఠశాలల్లో ఎల్‌కేజీ ఫీజు రూ.23వేలు వసూళుచేస్తున్నారని, ప్రైవేటు పాఠశాలల దోపిడీని అరికట్టాలని, విద్యార్థుల తల్లిదండ్రులపై ఫీజుల భారాన్ని తగ్గించాలని కోరుతూ, ఫీజులు అధికంగా వసూళుచేస్తున్న స్కూల్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని మణుగూరు తహశీల్దార్ కె.నాగరాజు, ఎంఈవో వీరస్వామికి కూడా వినతిపత్రాలు అందించినట్లు ఆయన తెలిపారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**- మణుగూరు జడ్పీటీసీకి జేఏసీ ఆధ్వర్యంలో వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 14 :*



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావును కలిసి వినతిపత్రం అందజేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని నిరవధికసమ్మె నిర్వహిస్తున్నామని, తమసమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కార్మికసంఘాల నాయకులు ఎండీ గౌస్, రాములు, సదానందం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిదవ రోజుకు చేరిన పంచాయతీ కార్మికుల సమ్మె

*అశ్వాపురం,జులై14,ప్రభాతవార్త.*
తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె శుక్రవారంకు తొమ్మిదవరోజుకు చేరింది.పంచాయతీ కార్మికుల సమస్యలపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యవైఖరి వీడి తక్షణమే పరిష్కరించాలని మండలంలోని 24పంచాయతీల కార్మికులు డిమాండ్ చేశారు.జీఓ ప్రకారం వేతనాలు చెల్లించాలని,ఇతర చట్టబద్ద హక్కులు,సౌకర్యాలు కల్పించాలని,పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు సవరించాలని కోరుతూ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీపీ ముత్తినేని సుజాతకు అందజేశారు.

# ఇల్లెందుకు వంద పడకల ఆస్పత్రికి ముఖ్యమంత్రి సుముఖత

## విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే హరిప్రియ



*ఇల్లెందు, ప్రభాతవార్త :*

ఏజెన్సీ ప్రాంతానికి కేంద్ర బిందువైన ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాల వంద పడకలుగా మార్చేందుకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సుముఖంగా ఉన్నారని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ తెలిపారు. ఇల్లెందులోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఇల్లెందు ప్రాంత ప్రజలు వైద్య పరంగా ఇబ్బందులు పడుతున్నారని పాత భవనాన్ని ఆధునీకరించి, వైద్యులను పూర్తి స్థాయిలో నియమించడం జరిగిందని తెలిపారు. అభివృద్ధి పనులను ఆగస్టు మొదటి వారంలో రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖా మంత్రి కల్వకుంట్ల తారకరామారావు చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టరేట్ భవన ప్రారంభోత్సవానికి వచ్చిన ముఖ్యమంత్రి ఇల్లెందు మున్సిపాలిటీకి రూ.25 కోట్లు, గ్రామ పంచాయతీలకు 13.80 కోట్లు మంజూరీ చేశారని తెలిపారు. ఇల్లెందులో టెక్నికల్ పరంగా ఎలాంటి కళాశాలలు లేవని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో ఐటీఐ కళాశాల మంజూరి చేసేందుకు అంగీకరించారని తెలిపారు. రానున్న రెండు నెలల్లో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందని వెల్లడించారు. గార్ల మండలంలో ప్రతి ఒక్కరు కోరుకునే రాంపురం చెక్‌డ్యాంను త్వరలో మంజూరి చేసేందుకు కూడా సీఎం అంగీకరించారన్నారు. బీసీ కులవృత్తులకు ప్రతీ నియోజకవర్గానికి 300 మందిని జూలై, ఆగస్టులలో ఎంపిక చేసి ఇవ్వనున్నట్లు తెలిపారు. దళితబంధు నియోజకవర్గానికి 1100 మందిని ఎంపిక చేసి ఇస్తామన్నారు. కొమరారం, బోడు మండలాల ప్రక్రియ కొనసాగుతుందని, కొమరారం మండలం కొరకు విచారణ ప్రక్రియ పూర్తయిందని, బోడు మండలం కొరకు విచారణ పూర్తి చేసి నివేదికలు పంపాలని జిల్లా అధికారులను ఉన్నతాధికారులు కోరినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల విద్యుత్తు అందజేస్తుంటే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 3 గంటలు చాలని అనడం సరికాదన్నారు. రాష్ట్రంలో విద్యుత్తు పరంగా అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం జరిగిదని తెలిపారు. కాంగ్రెస్ మాయమాటలు నమ్మే స్థితిలో రాష్ట్ర ప్రజలు లేరన్న విషయం గుర్తుంచుకోవాలని ఎమ్మెల్యే హితవు పలికారు. కాంగ్రెస్ నేతల్లోనే సమన్వయం లేదని, రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలుచేయడం ఏమిటని ప్రశ్నించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలే భూస్థాపితం చేయడం ఖాయమన్నారు. ప్రజలందరూ బీఆర్ఎస్ వైపే ఉన్నారని గుర్తు చేశారు. ఇల్లెందు అభివృద్ధి కొరకు సహకరిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర మంత్రులు కేటీఆర్, పువ్వాడ అజయ్‌కుమార్, హరీష్‌రావులకు ధన్యవాదాలు తెలిపారు. విలేకరుల సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పులిగండ్ల మాధవరావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు నాదెండ్ల శ్రీనివాస్‌రెడ్డి, పరుచూరి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్ష, కార్యదర్శులు శీలం రమేష్, ఖమ్మంపాటి రేణుక, కౌన్సిలర్లు కటకం పద్మావతి, తీగల సుజాత, జేకే శ్రీనివాస్, నాయకులు కృష్ణప్రసాద్, లక్ష్మణ్‌నాయక్, బొమ్మెర్ల వరప్రసాద్, నెమలి ధనలక్ష్మి, మెరుగు కార్తీక్, ఎర్ర ఈశ్వర్, సన రాజేష్, పీవీ కృష్ణారావు, యాకూబ్‌లు పాల్గొన్నారు.




## ఎమ్మార్పీఎస్ టేకులపల్లి మండల కన్వీనర్‌గా మీసాల రాములు



*ఇల్లెందు, ప్రభాతవార్త :*

తెలంగాణ ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటిక రాజు నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఇల్లెందు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో నూతన కమిటీలను నియమిస్తున్నట్లు నియోజకవర్గ అధ్యక్షుడు బోశాల దుర్గారావు తెలిపారు. అందులో భాగంగా టేకులపల్లి మండల కన్వీనర్‌గా మీసాల రాములను నియమించినట్లు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. నూతన కమిటీల నిర్మాణంలో భాగంగా తెలంగాణ ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు దళితరత్న మేకల శ్యామ్ మాదిగ ఆదేశాల మేరకు టేకులపల్లి మండల కన్వీనర్‌గా సీనియర్ నాయకుడు మీసాల రాములును నియమించామని తెలిపారు.

## దళితబంధులో మాలమహానాడుకు ప్రాధాన్యత ఇవ్వాలని దీక్ష



*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :*

దళితబంధులో మాలమహానాడుకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ ఇల్లెందులో మాలమహానాడు ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన దీక్ష చేశారు. ఈ సందర్భంగా జేకేకాలనీలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం ఎమ్మెల్యే బానోత్ హరిప్రియకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమం కాలె పుల్లయ్య, భట్టు శ్రీనివాస్, అబ్బూరి సునీల్, పందగ ప్రసాద్, బియ్యాని గోపాల్, సంద ప్రవీణ్‌కుమార్, గడ్డి శ్రీనివాసు, వేమూరి సాల్మన్‌రాజు, మేడిపల్లి బాబురావు, గూడ బాబూరావు, బాణాల శ్రీనివాస్, చెలిమెల బాబూరావు, వేమూరి జాన్ రాజ్, ముత్యాల స్వామి, వీరభట్లు నవీన్, దైద దేవరాజ్, కాకర్ల జయబాబు, బియ్యాని శ్రీనివాస్, బండి మధులు పాల్గొనగా, సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారు.

## పోగొట్టుకున్న మొబైల్‌ఫోన్‌ను దొరకబట్టిన పోలీసులు

*గార్ల, జులై14 ప్రభాతవార్త:*



పోగొట్టుకున్న మొబైల్‌ఫోన్‌ను పోలీసులు ఎట్టకేలకు దొరకబట్టి బాధితురాకి అందించిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై బాణోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన భూక్య రజిత గతనెలరోజుల క్రితం సెల్‌ఫోన్ పోయినట్లు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసునమోదు చేయడం జరిగిందని పెర్కొన్నారు. కొత్తగా కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టి సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్ట్రేషన్(సిఈఐఆర్) ద్వారా సెల్‌ఫోన్ ఎక్కడపోగొట్టుకున్నా, చోరికిగురైనా అట్టి సెల్‌ఫోన్‌ను వెతికిపట్టుకోవడంలో ఎంతో చేయూతనిస్తుందని పెర్కొన్నారు. సంబంధిత వెబ్‌సైట్‌లో లాగిన్‌కావాలని పోయిన చరవాణి నెంబర్లు, సంబందిత వివరాలను అప్‌లోడ్ చేసి వచ్చిన ఐడినెంబర్ ద్వారా ఫోన్ వివరాలు తెలుసుకోవచ్చని సూచించారు. సెల్‌ఫోన్ పోగొట్టుకున్నా, దొంగిలించబడినా వెంటనే సమీపం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఆయన పెర్కొన్నారు. సిఈఐఆర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పెర్కొన్నారు. మొబైల్‌ఫోన్ పోగొట్టుకున్న మండల పరిధి పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన భూక్య రజితకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను అందించడం జరిగిందని తెలిపారు.

## బస్‌పాసుల దరఖాస్తులు స్వీకరణ

*గార్ల, జులై14 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర రోడ్డురవాణా సంస్థ మహబూబాబాద్ డిపో ఆద్వర్యంలో స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయ ఆవరణలో దివ్యాంగుల బస్‌పాసుల కోసం దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని డిపోకు సంబందించిన సిబ్బంది ఆకుల వెంకటేశ్వర్లు, రాము తెలిపారు. దివ్యాంగుల నుండి 24దరఖాస్తులను స్వీకరించడం, దరఖాస్తుతో పాటు జతచేసిన ఆధార్‌కార్డు, సదరం సర్టిఫికేట్, పాస్‌ఫోటో, సెల్‌నెంబర్, వివరాలు సరిగా ఉన్నవి పరిశీలించడం జరిగిందని, నాలుగురోజుల వరకు దరఖాస్తు చేసుకున్న వారికి బస్‌పాస్‌లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఇల్లెందు పట్టణ అధ్యక్ష, కార్యదర్శుల నియామకం

*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :*





తెలుగుదేశం పార్టీ ఇల్లెందు పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల నియామకాన్ని నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ శుక్రవారం ప్రకటించారు. అధ్యక్షుడిగా పాలమలు బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఉప్పునూతల రాజేందర్‌గౌడ్‌లను నియమిస్తున్నట్లు ప్రకటించారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్, పార్లమెంట్ అధ్యక్షుడు కొండపల్లి రాంచందర్‌రావు ఆదేశాల మేరకు నూతన కమిటీని ప్రకటించినట్లు వెల్లడించారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా నియమించబడిన బాలకృష్ణ రాజేందర్‌లు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాజ్యాధికారం ఇచ్చి రాజకీయం కూడా ప్రోత్సహిస్తుందని ఇలాంటి పార్టీలో పనిచేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. టీడీపీలో పదవిని ఇచ్చిన జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ముదిరాజ్, మహబూబాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు రాంచందర్, నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి తమ వంతు కష్టపడి పని చేస్తామని వారన్నారు.

# మోకాళ్లపై జిపి కార్మికుల విన్నూత్న నిరసన

*గార్ల, జులై14 ప్రభాతవార్త:*

జీపికార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిబాండ్ చేస్తు సిఐటియు రాష్ట్రకమిటి పిలుపులో భాగంగా 9వ రోజుకు చేరిన గ్రామపంచాయితీ ఉద్యోగ, కార్మికుల నిరవధికసమ్మెలో కార్మికులు నల్లగుడ్డతో కళ్ళకు గంతలు కట్టుకుని మోకాళ్ళపై విన్నూత్నంగా నిరసన వ్యక్తం చేస్తు ప్రభుత్వం నిర్లక్ష్యంవీడి వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరారు. శుక్రవారం తెలంగాణ జనసమితి రాష్ట్రసభ్యులు గిన్నారపు మురళి తారకరామారావు, ఎమ్మార్పిఎస్ జిల్లా కార్యదర్శి, మండలబాధ్యులు కొత్తపల్లి వెంకన్న,లు భవననిర్మాణ కార్మికుల



సంఘం నాయకులు తాళ్ళూరి రవీందం మేస్త్రీ, షేక్ మౌలానా మేస్త్రీ,లు వేర్వేరు కార్యక్రమాల్లో సమ్మెశిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపి పాల్గొని వారు మాట్లాడారు. పారిశుద్ధ్యకార్మికులు విధుల్లో లేకపోవడంతో గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేసిందన్నారు. వర్షాకాలం ప్రారంభం కావడం పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం అంటురోగాలు వ్యాప్తిచెందే ప్రమాదం ఉందన్నారు. కరోనా మహమ్మారి విజృంభన సమయంలో గ్రామపంచాయితీ కార్మికులు ప్రాణాలు సైతం లెక్కచేయక విధులు నిర్వర్తించారన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యవైఖరిని విడనాడి గ్రామపంచాయితీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు మేదరమెట్ల గిరిప్రసాద్, పంచాయితీ కార్మికులు సైదులు, ఉపేందర్, తిరుపతయ్య, కిషన్, కుమార్, కిషోర్, దేవిలాల్, రాందాస్, దర్బార్, రాజేష్, ప్రేమ్‌కుమార్, మంగలిశ్రీను, వీరస్వామి, జిపిసిబ్బంది, తదితరులున్నారు.

## మున్నూరుకాపు నూతన కమిటీ ఎన్నిక



*మరిపెడ, జూలై 14, ప్రభాతవార్త*

మండలంలోని ఎల్లంపేట గ్రామంలో మున్నూరుకాపు సంఘం నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా శుక్రవారం ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులుగా గుండా రఘుపతి, ఉపాధ్యక్షులుగా ఆవుల వెంకన్న, ప్రధాన కార్యదర్శి, సహాయకార్యదర్శిగా సారంగుల రమేష్, కోశాధికారి చందా కొండలరావులను ఏకగ్రీవంగా మున్నూరుకాపు సంఘం నాయకులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంఘం బలోపేతానికి కృషిచేస్తామన్నారు. వారి ఎన్నికకు సహకరించిన వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గొలుసు చోరి

*మరిపెడ, జూలై14, ప్రభాతవార్త*

బంగారు నల్లపూసల గొలుసు చోరి జరిగిన సంఘటన మండలంలోని



వ ్ర ం ్ర షో త ్త వ రా య ్ర గూడెం-విస్సంపల్లి రోడ్డు మార్గమధ్యలో శుక్రవారం చోటుచేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలంలోని విస్సంపల్లి గ్రామానికి చెందిన గజ్జి లింగమ్మ మహబూబాబాద్ నుండి విస్సంపల్లికి ఆటోలో వస్తున్న క్రమంలో పురుషోత్తమాయగూడెం నుండి విస్సంపల్లి రోడ్డు మార్గమధ్యలో ఆటో డ్రైవర్ లింగమ్మ మెడలోని గొలుసును లాక్కొని ఆమెను కిందకు దింపి వెళ్లినట్లు బాధితురాలు తెలిపింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ



*మరిపెడ, జూలై14, ప్రభాతవార్త*

మరిపెడ మండలకేంద్రంలోని సీతారాంపురం ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రభుత్వం పంపిణీ చేసిన ఉచిత నోట్‌పుస్తకాలను ప్రధానోపాధ్యాయురాలు డిఎస్పిఎన్ మాధూరి చేతుల మీదుగా విద్యార్థినీలకు పంపిణీ చేయడం జరిగింది. 9,10వ తరగతి విద్యార్థులకు 14పుస్తకాలు, ఏడవ తరగతి విద్యార్థులకు 7, ఏడవ, ఆరవ తరగతి విద్యార్థులకు ఆరు నోట్‌పుస్తకాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం నాణ్యమైన విద్యతోపాటు ఏకరూప దుస్తులు, నాణ్యమైన భోజనం అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే యూనిఫాంలు, ఉచిత టెక్ట్స్, నోట్‌బుక్స్ రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలలకు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అదిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనపర్చిన బాలికల గురుకుల విద్యార్థినీ హర్షితారెడ్డి

*చౌటుప్పల్, జూలై 14 ప్రభాతవార్త*



చౌటుప్పల్‌లోని గురుకుల పాఠశాలలో 10వ తరగతిలో రి వ్యాల్యువేషన్‌లో బొమ్మిరెడ్డి హర్షితారెడ్డికి 10 జిపిఎ సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ సరోజమ్మ తెలిపారు. కాగా హర్షితారెడ్డి ఉత్తమ ప్రతిభ సాధించడంతో పాఠశాలకు రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు లభించిందని, హర్షితారెడ్డిని అభినందించారు.

## ఎమ్మెల్యే మెచ్చాకు జిపి కార్మికుల వినతి



*అశ్వారావుపేట రూరల్, జూలై 14 ప్రభాతవార్త:*

స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు గ్రామ పంచాయతీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం వినతిపత్రం అందజేశారు. గ్రామ పంచాయతీ కార్మికులు రాష్ట్ర జెఏసి పిలుపు మేరకు చేపట్టిన నిరవధిక సమ్మె 9వ రోజుకు చేరింది. ఈక్రమంలో ఎమ్మెల్యే స్వగ్రామం తాటిసుబ్బన్నగూడెం వెళ్ళి సమస్యలు పరిష్కరించాలని కోరారు. దీనిపై స్పందించిన మెచ్చా మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పంచాయతీ రాజ్ శాఖ మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రిల దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. డిమాండ్‌ల సాధనకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మట్లకుంట కామేశ్వరావు, మూల అప్పన్న, కేశుపాక నర్సింహారావు, కట్టా శ్రీనివాసరావు, మురళి, రాజ్‌పుత్ సింగ్, ముత్తారావు. విచఖరేయానఖ. యధ్ర భవాని తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

*అశ్వారావుపేట రూరల్, జూలై 14 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని నారంవారిగూడెం సబ్ స్టేషన్ పరిధిలో నేడు(శనివారం) విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని శుక్రవారం ఎడిఇ వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో తెలిపారు. నారంవారిగూడెం సబ్ స్టేషన్ వద్ద మరమ్మత్తులు చేస్తున్న నేపథ్యంలో ఉదయం 8గంటల నుండి మద్యాహ్నం 1గంట వరకూ విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని వినియోగదారులు గమనించాలని సూచించారు.

## విద్యార్థినులకు అవగాహన

*మహబూబాబాద్ రూరల్, జూలై14, ప్రభాతవార్త*

జిల్లాలోని ధర్మన్నకాలనీలో ఉన్న కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలోని విద్యార్థులకు శుక్రవారం సఖి కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సఖి అకౌంటెంట్ కృష్ణవేణి, పారామెడికల్ షాజహాన్‌లు పాల్గొని సఖి ద్వారా అందించే ఐదు రకాల సేవలు 1.కౌన్సిలింగ్ సేవలు, 2.న్యాయ సహాయం, 3.తాత్కాలిక వసతి, 4.వైద్యసహాయం, 5.పోలీస్ సహాయంపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా టోల్‌ఫ్రీ నెంబర్లు 100,181,1098, హెల్ప్‌లైన్ నంబర్స్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సఖి సిబ్బంది, చిల్డ్రన్‌ఫౌండేషన్ షేర్ కైలాష్ సత్యర్థి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 18న గ్రంథాలయ సర్వసభ్య సమావేశం

*మహబూబాబాద్, జూలై14, ప్రభాతవార్త*

మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి టి.శ్రీలత శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 18న ఉదయం 11.30గంటలకు జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించే సర్వసభ్య సమావేశానికి సంబందిత కమిటీ సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొనాలని తెలిపారు.

## 17న కార్మిక సంఘాల ఉమ్మడి జిల్లా సదస్సు

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూలై14, ప్రభాతవార్త*

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా అఖిల భారత కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ జయప్రదం కోసం ఈనెల 17న జిల్లాకేంద్రంలోని జగన్నాథం భవన్‌లో ఉమ్మడి జిల్లా సదస్సు నిర్వహించనున్నట్లు ఆయా సంఘాల ప్రతినిధులు కుంట ఉపేందర్, నర్ర శ్రావణ్, బిల్లకంటి సూర్యనారాయణ, హెచ్.లింగన్న, ఎస్.కె మదార్‌లు తెలిపారు. శుక్రవారం సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వం కార్మికులను కట్టుబానిసలుగా మార్చడం కోసం కార్మిక చట్టాలను మార్చి నాలుగు లేబర్‌కోడ్‌లను తెచ్చిందని విమర్శించారు. దేశంలో నిత్యవసర సరకుల ధరలు ఆకాశానంటుతున్నా కార్మికుల కనీస వేతనాన్ని పెంచడానికి మాత్రం చేతులు రావడం లేదన్నారు. రాష్ట్రంలో విడుదల చేసిన ఐదు కనీస వేతనాల జీవోలను అమలు చేయాలని, మిగిలిన షెడ్యూల్డ్ పరిశ్రమల్లో జీవోలు విడుదల చేయాలని తదితర డిమాండ్‌లతో క్విట్‌ఇండియా స్ఫూర్తితో దేశాన్ని రక్షించుకోవడం కోసం దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఆగస్టు నెలలో ఆందోళనలు నిర్వహించనున్నాయని తెలిపారు. అందులో భాగంగానే ఈ నెల 17న జిల్లా సదస్సు నిర్వహిస్తున్నామని కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.




## మోకళ్ళపై అర్ధనగ్నంగా నిరసన తెలిపిన జిపి కార్మికులు




*దమ్మపేట, జూలై 14 ప్రభాతవార్త:*

నిరవధిక సమ్మెలో భాగంగా గ్రామ పంచాయతీ కార్మికులు శనివారం మోకాళ్ళపై అర్ధనగ్నంగా కార్మికులు తమ నిరసన ప్రదర్శన నిర్వహించారు. దమ్మపేటతో పాటు మండలంలోని మల్కారం, లచ్చాపురం, పెద్దగొల్లగూడెం, పార్కెలగండి, ఆర్లపెంట, జగ్గారం, బాలరాజుగూడెం, పట్వారిగూడెం గ్రామాల్లో కార్మికులు ప్రదర్శనగా తిరుగుతూ ప్రజలకు తమ సమస్యలను వివరించుకున్నారు. తాము ప్రభుత్వాన్ని అనేకమార్లు కనీస వేతనం, ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత,ప్రమాద బీమా కల్పించాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని విన్నవించుకుంటున్నా మమల్ని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా మా యొక్క డిమాండ్‌లను పరిష్కరించాలని లేకుంటే ఆందోళనలను ఉదృతం చేస్తామని గ్రామాల్లో ఇంటింటికి తిరిగి మా సమస్యలను చెప్పుకొని ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి ప్రభుత్వ కళ్ళు తెరిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు తంగెళ్ళమూడి శివకృష్ణ, సంకుపాక ధర్మ, గొర్రెపాటి బసవయ్య, పెంకి ప్రభాకర్, రాంబాబు, నరసమ్మ, ముత్యాలరావు, నాగార్జున, మహేష్, అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో పలు కుటుంబాలు చేరిక




*అశ్వారావుపేట రూరల్, జూలై 14 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని వినాయకపురం గ్రామానికి చెందిన పలు పార్టీలకు చెందిన దాదాపు 30 కుటుంబాల వారు శనివారం బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మండల నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సమక్షంలో ఎమ్మెల్యే స్వగ్రామం తాటిసుబ్బన్నగూడెం వెళ్ళి పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిర్రం వెంకటేశ్వరావు, నిర్మల పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## గాజుల అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

*అశ్వారావుపేట రూరల్, జూలై 14 ప్రభాతవార్త*



మండల పరిధిలోని గుర్రాలచెర్వు వద్ద స్వయంభుగా వెలసిన శ్రీశ్రీశ్రీకనకదుర్గ అమ్మవారి ఆలయంలో అమ్మవారికి శుక్రవారం భక్తులు ఆషాడ మాస ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆలయంలో అమ్మవారిని పలురకాల గాజులతో అలంకరించగా అమ్మవారు భక్తులకు గాజుల అలంకరణలో దర్శనమివ్వడం జరిగింది. భక్తులకు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

# ఇందిరమ్మ రాజ్యంతోనే బంగారు తెలంగాణ సాధ్యం



**కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 14**

తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంతోనే బంగారుతెలంగాణ సాధ్యపడుతుందని వైరా నియోజకవర్గ టిపిసిసి సభ్యులు దారావత్‌రామ్మూర్తి నాయక్ అన్నారు. మండల పరిదిలోని కారేపల్లి, బాగ్యనగర్‌తండా ఉసిరికాయలపల్లి గ్రామాల్లో శుక్రవారం విస్తృతంగా పర్యటించి ముఖ్యనేతలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా రామ్మూర్తి నాయక్ మాట్లాడుతూ గ్రామాలలో పార్టీ కార్యకర్తలు అందరూ ఐక్యంగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ సారి వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని పార్టీ ఎన్నికల ప్రణాళికను ప్రజల్లోకి తీసుకెళ్లేవిధంగా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు చెప్పారు. బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు ప్రజలను ఏ విధంగా మోసం చేస్తున్నాయో ప్రజలకు అర్దమయ్యేలా వివరించాలన్నారు కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన వరంగల్ రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్ పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు ఉచిత విద్యుత్ పథకం కాంగ్రెస్ పార్టీ ప్రారంబించిందని బిఆర్ఎస్ నేతలు కావాలని వక్రీకరించి పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సురేందర్ మణియార్, పోలగాని శ్రీను, ఎస్‌టి సెల్ అధ్యక్షులు వాంకుడోతు గోపాల , జానీ, గడ్డం వెంకటేశ్వర్లు, సొసైటీ డైరక్టర్ బానోతు హీరాలాల్, నాగవేణి, ఎంపిటిసి ఆలోతు ఈశ్వరీనందరాజ్, గుగులోతు లాలునాయక్, రాజేష్ నాయక్, మాన్‌సింగ్ నాయక్, రాజేష్, గోపినాద్, బాలునాయక్, గుంపిడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత లోపించిన రైల్వే స్టేషన్ పనులు

**-సాధారణ వర్షానికే కూలిన ప్రహరీగోడ**

**-బీటలు వాలుతున్న నిర్మాణాలు**





**కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 14**

సింగరేణి మండలం చర్లపల్లి వద్ద రూ. 9 కోట్లతో అత్యాధునికంగా నిర్మిస్తున్న రైల్వే స్టేషన్‌నిర్మాణ పనులలో నాణ్యత లోపించటంతో నిర్మాణ దశలోనే కూలిపోతున్న ఘటనలు బయల్పడ్డాయి. గత రెండురోజులుగా కురిసిన సాధారణ వర్షానికే నిర్మాణంలో ఉన్న రైల్వే స్టేషన్ ప్రహరీగోడ పూర్తిగా పడిపోయింది. ఇదే క్రమంలో నిర్మాణపు పనులు లోపబూయిష్టంగా ఉండటంతో కట్టిన నిర్మాణాలకు క్రాకులు వచ్చి ఎప్పుడు పడిపోతాయే తెలియని పరిస్తితి, దుబ్బ ఇసుకతో నిర్మాణం చేయడం వల్ల ప్లాట్‌పాం గోడ కూలిపోయినట్లుగా తెలుస్తోంది. ఇకపోతే గాంధీనగర్ రైల్వే స్టేషన్‌కు నిర్మాణంలో ఉన్న పనులలో నాణ్యత లోపించటం, కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా వ్యవహరించటం పట్ల స్థానికులు ఆందోళన చెందుతున్నారు కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టే కట్టడాల నిర్మాణాలపై రైల్వే అధికారులు ఉన్నత స్థాయి విచారణ చేపట్టి నిర్మాణాలు సక్రమంగా జరగే చూడాలని స్తానికులు కోరుతున్నారు

## ముచ్చర్లలో ఫ్రైడే- డ్రైడే

**కామేపల్లి, జూలై 14 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయితీలో సర్పంచ్ జాటోత్ జాయి లూసీ ఆధ్వర్యంలోని మల్టీ డిసిప్లిమరీ టీం సభ్యులు ఫ్రైడే-డ్రైడే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,కాచి చల్లారిన నీటిని,తాజా ఆహారపదార్థాలనుతీసుకోవాలని కోరారు.మురికి నీరు నిల్వఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సర్పంచ్ లూసీ ఈ సందర్భంగా గ్రామస్తులను కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బి.రవికుమార్, అంగన్వాడీ సిబ్బంది, ఐకెపి సిబ్బంది, హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**కామేపల్లి, జూలై 14 ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం టేకులతండాకు చెందిన లకావత్ కృష్ణ, సునీతల ప్రథమ పుత్రుడు గౌతమ్ లాలీపాప్ తింటుండగా గొంతులో అడ్డంపడి ఊపిరాడక చనిపోయిన విషయం తెలిసిందే.ఆ బాలుడు తండ్రి చిన్ననాటి స్నేహితులు 2002-2004 కృష్ణ సాగర్ ఇంటర్మీడియట్ బ్యాచ్‌కు చెందిన వారు శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.వారి కుటుంబానికి రూ.17,200లు ఆర్థిక సాయం చేశారు.చిన్ననాటి స్నేహితులు చూపిన దాతృత్వంను గ్రామస్తులు,బాధిత కుటుంబీకులు, ప్రశంసించారు.



## చంద్రయాన్ 3 ఉపగ్రహ లాంచింగ్ లైవ్‌ను వీక్షించిన విద్యార్థులు



**కామేపల్లి, జూలై 14 ప్రభాతవార్త:**

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న చంద్రయాన్ 3 ఉపగ్రహ లాంచింగ్‌ను లైవ్‌ను శుక్రవారం కామేపల్లి మండలం ముచ్చర్ల, జాస్తిపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చూపించారు.సైన్స్ ఉపాధ్యాయుడు, ఎన్‌జిసి నేషనల్ గ్రీన్ కొర్ కన్వీనర్ పెసర ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ...ఇలాంటి ప్రయోగాలను వీక్షించడం ద్వారా విద్యార్థులలో వైజ్ఞానిక అంశాల మీద ఆసక్తి పెరుగుతుందన్నారు.చంద్రయాన్ 3 ఉపగ్రహ లాంచింగ్ లైవ్‌ను వీక్షింపజేసినందుకు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.




## గడప గడపకు సంక్షేమ పథకాలపై ప్రచారం



**కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 14**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడప గడపకు ప్రచారం చేసే కార్యక్రమంలో కార్యకర్తలు చురుకుగా పాల్గొనాలని బిఆర్ఎస్ నేతలు అన్నారు. కారేపల్లిలో మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ ఆదేశానుసారం కారేపల్లి పంచాయతీలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా సింగరేణి కేంద్రంలో ప్రతి గడపకు సిఎం కెసిఆర్ సంక్షేమ పథకాలను ప్రజల ముందుకు తీసుకెళ్లాలని నేతలు అన్నారు. కెసిఆర్ రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసేందుకు ప్రబుత్వం మిషన్ కాకతీయ, తాగునీరు కోసం మిషన్ భగీరధ పథకాన్ని అమలుచేస్తుందన్నారు. ప్రాజెక్టులను నిర్మించి తెలంగాణ రాష్ట్రంలో రెండు పంటలు పండే విధంగా ముందుకు సాగుతుందన్నారు. అదేవిధంగా కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ పథకాలను అమలుచేయడంతోపాటు ఇటీవలే దివ్యాంగుల పించన్‌లను ప్రభుత్వం రూ 4016లకు అమలుచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్, షేక గౌసుద్దీన్,జె శ్రీను, చందు నాయక , పోతు రాములు, వీరస్వామి, ముదిరాజ్ సంఘ అద్యక్షులు తురక సాంబ, పి వెంకటేశ్వర్లు,పాలిక రమేష్, గంగరబోయిన సత్యనారాయణ, బొందల నాగమణి, భట్టు సుజాత, షేక్ నస్రీన్, తురక రవి, సోమందుల నాగరాజు, గంగరబోయిన మురళి, సిరాజ్, అబ్దుల్ సోను తదితరులు పాల్గొన్నారు

## రవికుమార్‌ను పరామర్శించిన ఎస్‌ఐ -నేనున్నాను.. అధైర్యపడకు

**కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 14**



సింగరేణి మండలం చీమలపాడులో సిలిండర్ పేలుడు ఘటనలో కాలు పోగోట్టుకుని మరో కాలుకు ప్లాస్టిక్ సర్జరీ చేయించుకుని ఇంటి వద్ద చికిత్స పొందుతున్న రవికుమార్‌ను శుక్రవారం కారేపల్లి ఎస్ఐ పి రామారావు పరామర్శించి కుటుంబసభ్యులకు భరోసా కల్పించారు. రవికుమర్ కాలును కోల్పోయికు జర్మనీ కాలు ఏర్పాటుచేసి మనలో ఒకడికి తిరిగే విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. బాధితుడి పిల్లలకు చదువు విషయంలో పాఠ్యపుస్తకాలు అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. నేనున్నాను.. అధైర్యపడవద్దని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో బాలునాయక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 14**



తవిసెబోడుకు చెందిన గ్యాస్ సిలిండర్ ఘటన బాదితుడు తేజావత్ భాస్కర్ కుటుంబానికి శుక్రవారం టిటిఎఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ బానోతు వీరు నాయక్, భూక్యా మంగ్యానాయక్‌లు రూ. 30వేల నగదు, క్వింటా బియ్యాన్ని అందజేసారు. కుటుంబానికి యూనియన్ అండగా ఉంటుందని అధైర్యపడవద్దని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అజ్మీర వీరునాయక్, దేవ్‌సింగ్, ఉపసర్పంచ్ రమేష్, రామ్మూర్తి, వీరస్వామి, కోటేశ్వరరావు, లాలు, నరేందర్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు




### ఎమ్మెల్యేగారు .... ఈ రోడ్డు నిర్మించండి

# సత్తుపల్లి,వేంసూరు మండలాల రైతులు వేడుకోలు

సత్తుపల్లి, జూలై 14, (ప్రభాతవార్త): మండల పరిధిలోని సధాశివునిపాలెం గ్రామం నుండి తుమ్మూరు గ్రామం వెలుపల నుండి వేంసూరు మండలం కందుకూరు గ్రామ అగ్రహారం భూముల వరకు రహదారి నిర్మించాలని సత్తుపల్లి, వేంసూరు మండలాల రైతులు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యను కోరుతున్నారు. పూర్వం వరి పొలాల మీదుగా ఉన్న ఈ మట్టి రోడ్డు సదాశివునిపాలెం గ్రామం నుండి తుమ్మూరు గ్రామం సమీప పొలాల మీదుగా వేంసూరు మండలం , కందుకూరు గ్రామం వరకు దాదాపు 5. కి. మీటర్ల పొడవునా ఈ మట్టి రోడ్డు బీటి రోడ్డును నిర్మించి రైతుల పడుతున్న ఇబ్బందులు తొలగించాలని రైతులు కోరారు. పొలాల సమీపం గుండా ఉన్న మట్టి రోడ్డు గత కొన్ని సంవత్సరాల నుండి పండిన ధాన్యాన్ని రైతులు ఇళ్లకు తీసుకెళ్లడానికి వర్షాకాలం నేపథ్యంలో వర్షాలు కురిసి రోడ్డు



బురదమయం కావడంవల్ల రైతులు ధాన్యం తీసుకెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకొని ఈ రోడ్డుకు బీటి రోడ్డు నిర్మించాలని ఎమ్మెల్యే సండ్రను రైతులు కోరారు. సధాశివునిపాలెం, తుమ్మూరు, వేంసూరు మండలంలోని రైతులకు చెందిన దాదాపు 200 ఎకరాలకు పైగా భూములలో సాగు చేస్తున్నారని,అట్టి భూములో పండించిన పంటను ఇళ్లకు తీసుకెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారని, ఈ మట్టి రోడ్డును బీటిగా మార్చాలని రైతులు కోరుతున్నారు. ఇదే రహదారిని గతంలో గ్రావెల్ రోడ్డు మంజూరు చేసి గ్రావెల్ పోయడం జరిగిందని, బీటి రోడ్డుగా మార్చాలని గతంలో పలు సార్లు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, ఆయా ప్రాంత రైతులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ రోడ్డును బీటి రోడ్డుగా మార్చాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యను కోరుతున్నారు.

## గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



తల్లాడ, జూలై 14, (ప్రభాతవార్త) గ్రామపంచాయితీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ఐఎఫ్‌టియూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రామయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కార్మికుల నిరవధిక సమ్మెను ఆయన సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికులకు వేతనాలు పెంచాలని, ఇతర చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్‌చేశారు. గ్రామపంచాయితీ ఉద్యోగ, కార్మికుల నిరవధిక సమ్మెను జయప్రదంగా కొనసాగించాలని పిలుపునిచ్చారు. పంచాయితీ కార్మిక సంఘాలు జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి జేఏసి ఆధ్వర్యంలో గ్రామపంచాయితీ కార్యదర్శుల నుండి పంచాయితీరాజ్ కమీషనర్ దాకా వినతిపత్రాలు ఇచ్చి, ఆందోళనలు నిర్వహించి గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి తెలియజేసినప్పటికి ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడం వలన తప్పనిసరి పరిస్థితులలో జులై 6 నుండి గ్రామపంచాయితీ కార్మికులు నిరవధిక సమ్మెకు పోవాల్సి వస్తుందన్నారు. సమ్మెకు అన్ని వర్గాల ప్రజలు తమ మద్దతుని తెలియజేసి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు డి. శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఎస్‌కె. లాల్‌మియా, హమాలి సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పఠాన్ నాగుల్‌మీరా, గ్రామపంచాయితీ కార్మికులు వేలాద్రి, వెంకటేశ్వర్లు, బాబురావు, యాకుబ్ శంకర్, మల్లిక, ధనమ్మ, విజయ తదితరులు పాల్గొన్నారు.

## జిపి కార్మికుల సమ్మెకు బిజేపి మద్దతు



తల్లాడ, జూలై 14, (ప్రభాతవార్త) గత 15 రోజుల నిరవధిక సమ్మె చేస్తున్నటువంటి పంచాయితీ కార్మికులకు మద్దతుగా శుక్రవారం భారతీయ జనతాపార్టీ జాతీయ నాయకులు, తమిళనాడు ఇంఛార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి దీక్ష శిబిరాన్ని సందర్శించి, సంఘీభావం తెలిపారు. కార్మికులకు బిజేపి అండదండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆపతి రామారావు, గాదె కృష్ణారావు, ఆర్. సతీష్, జి. రమేష్ తదితరులున్నారు.

## చంద్రయాన్ - 3 విజయవంతం పట్ల ఎమ్మెల్యే హర్షం

సత్తుపల్లి, జూలై 14,(ప్రభాతవార్త): నెల్లూరుని హరికోట సతీష్ ధవన్ అంతరిక్ష క్షేంద్రం నుండి శుక్రవారం యంద్రయాన్ -3 ఎల్వీఎం 3-ఎం -4 కాకెట్‌ను ఇస్రో విజయవంతంగా అంతరిక్ష కక్ష్యలోకి పంపిచడం పట్ల సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆనందాన్ని వ్యక్తం చేశారు. అఖండ భారతావణి గర్వించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇస్రో సిబ్బందితో సహా చైర్మన్, శాస్త్ర వేత్తలను అభినందినస్తూ భవిష్యత్‌లో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాక్షించారు. అంతే కాకుండా చంద్రయాన్ - 3 విజయవంతం రానున్న రోజులలో అంతరిక్ష పరిశోధన రంగంలో భారత దేశం కీలక పాత్ర నిర్వహించడంలో దోహదపడుతుందని అన్నారు.



## వాసిరెడ్డిని సన్మానించిన దేశం నేతలు



సత్తుపల్లి, జూలై 14,(ప్రభాతవార్త): తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డా. వాసిరెడ్డి రామనాథం తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంటరీ కమిటీ అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా శుక్రవారం దేశం నేతలు ఆయన స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి టీడీపీ సీనియర్ నాయకులు పోట్రు వెంకట రామారావు, సరస్వతి, తిమ్మిడి రాంబాబు, పాకలపాటి సీతారాం, ధార ప్రసాద్, చెన్నకేశవ, రమ్య, మాధవి, కనకపూడి నాగార్జున మరియు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులు బ్యాంకు వడ్డీ సకాలంలో చెల్లించాలి

కామేపల్లి, జూలై 14 (ప్రభాతవార్త): స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కామేపల్లి శాఖ ద్వారా రుణాలు పొందిన రైతులు తక్షణమే వడ్డీ చెల్లించాలని ఆ బ్యాంక్ మేనేజర్ విజయ శుక్రవారం కోరారు.ప్రభుత్వం వడ్డీ మాఫీ చేస్తుందని రైతులు భావించి వడ్డీ చెల్లించకపోవడంతో 70పైసలు ఉన్న వడ్డీ సకాలం చెల్లించకపోతే డబుల్ అవుతుందని, అలా పెరుగుతూ పోతే రైతులే నష్టపోతారని తెలిపారు.సకాలంలో రైతులు వడ్డీ చెల్లిస్తే అధిక వడ్డీ పడకుండా ఉంటుందని అన్నారు.ఇప్పటికైనా రైతులు అర్థం చేసుకొని తమ తమ పంట రుణాల వడ్డీని సకాలంలో చెల్లించాలని ఆమె కోరారు

## వైద్యశాఖ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు





కల్లూరు, జూలై 14, (ప్రభాతవార్త కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు, పెద్దకోరుకొండి, చిన్నకోరుకొండి, ముచ్చవరం, ఎర్రబోయినపల్లి, చండ్రుపట్ల పల్లె దవఖానాలు సిబ్బంది ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, టైఫాయిడ్, టిబి తదితర వ్యాధులపై అవగాహన కల్పించారు. వానాకాలం వ్యాధుల కాలం అని, నీరు నిల్వ ఉంచకుండా, దోమలు కుట్టకుండా, పుట్టకుండా పలు జాగ్రత్తలు, సలహాలు, సూచనలు వైద్యులు తబుసుం చేశారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు శ్రీకర్, ఆరోగ్య కార్యకర్తలు చిట్టెమ్మ, నాగమణి, సునీత, కార్యదర్శులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కల్లూరు, జూలై 14, (ప్రభాతవార్త



తెలంగాణ ఓపెన్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ స్కూల్ 10వ తరగతి, ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు కల్లూరులోని స్టడి సెంటర్ కోఆర్డినేటర్ ఎస్‌కె. ఇస్మాయిల్ ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ కారణాలతో మధ్యలో చదువు మానేసిన వారు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఆగస్టు 10వ తేదీ వరకు అపరాధ రుసుము లేకుండా చెల్లించుకోవాలని, అలాగే ఆగస్టు 11వ తేది నుంచి 31వ తేదీ వరకు జరిమానాతో రుసుముతో చెల్లించుకోవాలని పూర్తి వివరాలకు కల్లూరులోని విజ్ఞాన్ విద్యానికేతన్ హైస్కూల్‌లో 99858 35115 నేరగా కానీ సెల్ నెంబర్ ద్వారా గాని సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు.

## ఆర్డిఓకు పోడు భూమి సాగుదారులు వినతి



కల్లూరు, జూలై 14, (ప్రభాతవార్త కల్లూరు ఆర్డీఓ కార్యాలయంలో మండల పరిధిలోని తాళ్ళపెంటకు చెందిన గిరిజనులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుంచి తాళ్ళపెంట గ్రామంలో పోడు భూమిని సాగు చేసుకుంటున్నామని, ఆ భూమిపై గత కొన్ని సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, మాకు పట్టాలు అందించి, అన్ని హక్కులను కల్పించాలని కోరుతూ ఆర్డిఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ కొండలరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యవతి, రాధమ్మ, భద్రమ్మ, ముత్తమ్మ, రమాదేవి, రుక్మిణి, వెంకటమ్మ, పోగు సాగు చేస్తున్న మహిళలు పాల్గొన్నారు.

# ఉచితంగా 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్న కేసీఆర్ కావాలా..?

# రోజుకు మూడు గంటలు ఇస్తానన్న కాంగ్రెస్ కావాలో తేల్చుకోండి

## నిరసన సభలో ఎమ్మెల్యే సండ్ర

*తల్లాడ, జులై 14, ప్రభాతవార్త*



ఉచితంగా 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్న కేసీఆర్ కావాలా..? రోజుకు మూడు గంటలు ఇస్తానన్న కాంగ్రెస్ చీఫ్ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కావాలా.? తేల్చుకోండని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ చీఫ్ రేవంత్‌రెడ్డి విద్యుత్ 3 గంటలు ఇస్తామని చెప్పిన వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ నాయకులు స్థానిక పెట్రోల్ బంక్ నుండి రింగ్ రోడ్ సెంటర్ వరకు ప్రదర్శన



నిర్వహించగా ఎమ్మెల్యే సండ్ర నాగలి భుజాన వేసుకుని పాదయాత్ర చేశారు. స్థానిక రింగ్ సెంటర్లో మండల అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో సండ్ర మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చీకటిమయం అవుతుందని, తన మాటల్లోనే ఎన్నికల ముందు స్పష్టం చేశారని, ఆహార ధాన్యాల ఉత్పత్తిలో దేశంలోనే పంజాబ్‌ను మించి తెలంగాణలో 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించడం జరిగిందని ఇది కేసీఆర్ ఉచిత విద్యుత్ వల్లే సాధ్యం అయిందన్నారు. ఇటీవల రేవంత్‌రెడ్డి అమెరికాలో జరిగిన కార్యక్రమంలో రైతులకు మూడు గంటల విద్యుత్ ఇస్తే సరిపోతుందని, ఆదివాసీ ఎమ్మెల్యే అయిన సీతక్క కూడా సీఎం అయ్యే అవకాశముందని చెప్పి తన వ్యాఖ్యలను కేటీఆర్ వక్రీకరించారని చెప్పటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆదివాసీ బిడ్డ సీతక్క సీఎం అవుతుందనే విషయం కూడా కేటీఆర్ వక్రీకరించారా అని సండ్ర ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావడం ద్వారానే రైతులకు మేలు జరుగుతుందనే భరోసి కనిపిస్తుందని, పచ్చని పంటలతో రాష్ట్రం కళకళలాడుతుండగా కాంగ్రెస్ పార్టీ మాత్రం ఎన్నికలకు ముందే తాము అధికారంలోకి వస్తే చీకటిమయం అవుతుందని తన మాటల్లోనే వ్యక్తపరచటం చూస్తే పార్టీ పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థమవుతోందని అన్నారు. కార్యక్రమానికి ముందు ప్రదర్శనలో ట్రాక్టర్‌కు పైన తాటాకులు వేసి, మంచంపై రైతును, గ్యాస్ సిలిండర్‌ను, ఒక ఇంజన్‌ను అలంకరించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, ఎంపిపి దొడ్డా శ్రీను, డి. వెంకటల్‌లాల్, దూపాటి భద్రరాజు, అంబేద్కర్ గ్రామ సర్పంచ్ జొన్నలగడ్డ కిరణ్, గుండ్ల వెంకటేశ్వర్లు, శీలం కోటారెడ్డి, బద్దం కోటారెడ్డి, దగ్గుల శ్రీనివాసరెడ్డి, కేతినేని చలపతి, మువ్వా మురళీధరరావు, దిరిశాల దాసూరావు, అయిలూరి ప్రదీప్‌రెడ్డి, జీవిఆర్, కోడూరి వీరకృష్ణ, తేళ్ళూరి రఘు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాబోధనలో మెళకువలు పాటించాలి



*నడిగూడెం, జూలై 14 ప్రభాతవార్త*

స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను నల్లగొండ జిల్లా సమన్వయ అధికారిణి(ఆర్‌సీవో) హెచ్. అరుణకుమారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల ఆరోగ్యం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు. 5వ తరగతి, ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్లు ఏ మేరకు అయ్యాయో ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మిని అడిగి తెలుసుకున్నారు. సీట్లు పొందిన విద్యార్థులు వెంటనే ప్రవేశాలు పొంది పాఠశాల వాతావరణానికి అలవాటు పడి మంచిగా చదువుకుని విద్యలో రాణించా లన్నారు. తరగతి గదుల్లో విద్యార్థులతో చదివించి వారి సామర్థ్యాలను పరిశీలించారు. చదవడం, రాయడంలో సామర్థ్యాలను పెంచుకోవాలన్నారు. విద్యాభోదనలో నైపుణ్యాలను పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు అనుకున్న లక్ష్యాల సాధనకు ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. ఇంటర్, 5వ తరగతి విద్యార్థులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలిచ్చారు. తరగతి గదులలో ఉపాధ్యాయుల భోదనను పరిశీలించారు. పాఠశాల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ వసంత, రేణుక, జూనియర్ లెక్చరర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్మికుల వంటా వార్పు

*మునగాల, జూలై 14 ప్రభాతవార్త*

గ్రామపంచాయితీ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత తొమ్మిది రోజులుగా మండల పరిషత్ కార్యా లయం ఎదుట సమ్మె చేస్తున్నారు. శుక్రవారం వంటా వార్పు కార్యక్రమాన్ని చేపట్టి నిరసన తెలియజేశారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలన్నారు. ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ. 10 లక్షల నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలని కోరారు.

## బీమా చెక్కును పంపిణీ చేసిన ఎమ్మెల్యే

*నడిగూడెం, జూలై 14 ప్రభాతవార్త*

మండలంలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త రెడ్డిపల్లి రమేష్ ప్రమాదవశాత్తు మృతి చెందగా రూ. 2 లక్షలు పార్టీ భీమా



చెక్కును మృతుని కుటుంబ సభ్యులకు శుక్రవారం కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అందజేశారు. పార్టీకి కార్యకర్తలే మూల స్తంభాలన్నారు. 60 లక్షల సైన్యంతో బిఆర్ఎస్ పార్టీ ముందుకు సాగుతుందన్నారు. కార్యకర్తలను కంటి రెప్పలా కాపాడు కుంటూ ఇబ్బందులు వచ్చినప్పుడు ఆదుకుంటూ వారికి అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎల్. నాగేశ్వరరావు, గ్రామశాఖ అధ్యక్షుడు బండారు గురవయ్య, మండల సమన్వయ కమిటీ సభ్యులు అనంతుల ఆంజనేయులు, గరిడేపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పోస్టర్ల ఆవిష్కరణ



*తల్లాడ, జులై 14, ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మేనిఫెస్టోను అమలుచేస్తామని శ్రీనివాసరెడ్డి అభ్యర్థిగా కొండూరు సుధాకర్ ఆధ్వర్యంలో రెడ్డిగూడెంలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి వెళ్ళి కాంగ్రెస్ పోస్టర్లను గ్రామస్థులకు అందించి, ప్రచారం చేశారు. ఆయన వెంట పైడిపల్లి రవి, మర్సకట్ల బాబూరావు, మాగంటి శ్రీను, బాణోతు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## ఎక్సైజ్ సిఐ గా కే.పోసెట్టి బాధ్యతలు స్వీకారం

*నేలకొండపల్లి, జూలై 14 ప్రభాతవార్త:*



నేలకొండపలి ్ల ఎక్సైజ్ సిఐ కే. పోసెట్టి శుక్రవారం ఇక్కడి ప్రొహిభిషన్, ఎక్సైజ్ స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి ప్రొహిభిషన్, ఎక్సైజ్ స్టేషన్ సిఐగా పని చేస్తున్న విజయేందర్ బదిలీ అయ్యారు. ఖమ్మం టాస్క్‌ఫోర్సులో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్‌గా పని చేస్తున్న కే. పోసెట్టి నేలకొండపల్లి ప్రొహిభిషన్, ఎక్సైజ్ స్టేషన్‌కు పదోన్నతి పై బదిలీ అయి వచ్చారు. ఈ మేరకు సంభందిత ప్రొహిభిషన్, ఎక్సైజ్‌శాఖ ఉన్నతాధికారుల నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## గ్రామ స్దాయి నుంచి కాంగ్రేస్ ఎస్సీసెల్‌ను బలోపేతం చేయాలి



*నేలకొండపల్లి, జూలై 14 ప్రభాతవార్త:*

గ్రామ స్దాయి నుంచి మండల స్దాయి వరకు కాంగ్రేస్ ఎస్సీసెల్ విభాగంను బలోపేతం చేయాలని కాంగ్రేస్ ఎస్సీసెల్ జిల్లా చైర్మన్, స్దానిక ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య పిలుపు నిచ్చారు. కాంగ్రేస్ ఎస్సీసెల్ విభాగం కార్యకర్తలు కృషి చేయాలని చెప్పారు. శుక్రవారం మండల కాంగ్రేస్ పార్టీ కార్యాలయం నందు మండల కాంగ్రేస్ ఎస్సీసెల్ విభాగం కార్యవర్గ సమావేశంలో బొడ్డు బొందయ్య మాట్లాడుతూ అన్ని గ్రామాలలో పూర్తి స్దాయి కాంగ్రేస్ ఎస్సీసెల్ కమిటిలను ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. గ్రామ కాంగ్రేస్ ఎస్సీసెల్ నాయకులు కాంగ్రేస్ ఎస్సీసెల్ పటిష్టత కోసం కష్టపడి పని చేయాలని ఆయన అన్నారు. గ్రామ ఎస్సీసెల్ కమిటీలు పూర్తి అయిన తదుపరి మండల ఎస్సీసెల్ కమిటీలను ఏర్పాటు చేస్తారని చెప్పారు. భవిష్యత్‌లో జిల్లా కాంగ్రేస్ ఎస్సీసెల్ సదస్సు జరుపనున్నట్లుచెప్పారు. ఈ లోగా జిల్లా లోని అన్ని మండల కాంగ్రేస్ ఎస్సీసెల్ కమిటిలను నియమిం చాలని చెప్పారు. సిఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో జరిగిన పీపుల్స్ మార్చ్ ముగింపు బహిరంగ సభను కాంగ్రేస్ ఎస్సీసెల్ నాయకులు, కార్యకర్తలు విజయ వంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నేలకొండపల్లి మండల కాంగ్రేస్ ఎస్సీసెల్ చైర్మన్ జిల్లపల్లి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో మండల కాంగ్రేస్ ఎస్సీసెల్ నాయకులు మేళ్ళచెరువు నాగేశ్వరరావు, నామవరపు శ్రీను, సూరేపల్లి కుటుంబరావు, హృషికేశ్, సూరేపల్లి ప్రవీణ్, లక్ష్మణరావు, గట్టిగుండ్ల గణేష్, కోడిరెక్కల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలను సర్కారు పరిష్కరించాలి

*కామేపల్లి, జూలై 14 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలను సత్వరమే పరిష్కరించి ఆదుకోవాలనిగ్రామ పంచాయితీ వర్కర్ల సంఘం మండల నేతలు నరాటి నాగేశ్వరరావు, మేకల మల్లిఖార్జున్‌రావు, శీలపాక శేషయ్య డిమాండ్ చేశారు. కామేపల్లి మండల వ్యాప్తంగా గ్రామ పంచాయితీ కార్మికులు శుక్రవారం కూడా భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. 9వ, రోజు సమ్మెలో భాగంగా మోటార్ సైకిల్ ర్యాలీ ద్వారా నిరసన వ్యక్తం చేశారు. రోజుల తరబడి సమ్మె చేస్తున్నప్పటికి సర్కార్ స్పందించకపోవడం బాధకరమన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు దీక్షలు కొనసాగిస్తామని కార్మికులు స్పష్టం చేశారు. ఈ ర్యాలీలో వర్ల ఈసాక్, మేకల రామారావు, జర్పల దశరథ్, వీరు, అజ్మీర రమేష్‌నాయక్, నవీన్, కన్నెబోయిన హన్మంతరావు, పెరుగు శ్రీను, భక్తీయా, మల్లెంపాటి వెంకటేశ్వర్లు, పాషా, కిషన్, బద్యా, భరత్, హతిరాం, రామా, సురేష్, వంశీ, ధర్మా, రమేష్, హేమ్లా, ఆనందరావు, అనంతరాములు, పోలేపల్లి వెంకటేశ్వర్లు, ఏపూరి ఉపేందర్ పాల్గొన్నారు.

# డ్రాఫ్ట్ ఓటరు జాబితా రూపకల్పన పకడ్బందీగా చేయాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్




**ఖమ్మం, జూలై 14, ప్రభాతవార్త ః**
జిల్లాలో డ్రాఫ్ట్ ఓటరు జాబితా రూపకల్పన పకడ్బందిగా చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అదికారి, రాష్ట్ర స్ధాయి అదికారులతో కలిసి రాష్ట్ర శాసన సభకు జరగబోయే సాధారణ ఎన్నికలపై సమీక్షా సమావేశం 2023 అవగాహన ఈవిఎంలు, వివి ప్యాట్‌ల ఉపయోగం కోసం డిజిటల్ ఔట్రీచ్‌పై జిల్లా ఎన్నికల అదికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 2వ విడత ఓటర్ జాబితా సవరణలో భాగంగా డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల ముందు, మనకు వచ్చిన ప్రతి ధరఖాస్తు స్కూటినీ పూర్తి చేయాలని, ఓటరు జాబితా నుండి తొలగించిన ఓటర్ల వివరాలను క్షేత్రస్ధాయిలో మరోసారి దృవీకరణ పూర్తి చేయాలని, ఇంటికి 6కంటే అధికంగా ఉన్న ఓటర్ల వివరాల దృవీకరణను పూర్తి చేయాలని తెలిపారు. ఓటరు జాబితా నుంచి పెద్ద ఎత్తున ఓటర్ల వివరాలు తొలగించిన నేపథ్యంలో దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలని ఫోటో సెమిలర్ ఎంట్రీ డబుల్ ఎంట్రీతో తొలగించాలని ఆన్నారు. జిల్లాలో ఇంటింటి సర్వే నెపథ్యంలో వచ్చిన దరఖాస్తులు, ఆన్‌లైన్ ద్వారా ఫారం 7, ఫారం 8కింద వచ్చిన దరఖాస్తులను జూలై 27నాటికి పీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలన్నారు. జిల్లాలో పోలింగ్ కేంద్రాల వద్ద భారత ఎన్నికల సంఘం నిర్ధేశాల మేరకు ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన అన్ని మౌళజక వసతులు ఉండాలని, పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపుల ఏర్పాట్లు, లైటింగ్, త్రాగునీరు అవసరమైన ఫర్నీచర్, పురుషులకు, స్త్రీలకు ప్రత్యేకంగా టాయిలెట్లు, ఇతర సదుపాయాలు ఉండే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆయన సూచించారు. ఓటర్ల సంఖ్య ఎక్కువ ఉంటే నూనత పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవానల్నారు. ఈ వీడియో కాన్పరెన్స్‌లో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మాట్లాడుతూ..... జిల్లాలో ఫారం 6,7,8 దరఖాస్తులను నిర్ధేశించిన సమయంలోగా పరిష్కరిస్తామన్నారు. బూత్ స్ధాయి అదికారుల డోర్ టు డోర్ వెరిఫికేషన్ ప్రక్రియ జూన్ మాసంలోనే పూర్తి చేసినట్లు ఆయన అన్నారు. తొలగించిన ఓట్ల పరిశీలన పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. వివిప్యాట్, వోటింగ్ యంత్రాలపై అవగాహన కార్యక్రమాలు



చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గ వారిగా ఎన్నికల నిర్వహణ కార్యాచరణ రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ వీడియో కాన్పరెన్స్‌లో అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, ఎన్ మధుసూదన్, శిక్షణా సహాయ కలెక్టర్ రాధికగుప్తా, జిల్లా రెవిన్యూ అదికారిణి, ఆర్ శిరీష, కల్లూరు ఆర్డీవో సిహెచ్ సూర్యనారాయణ, జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, ఖమ్మం అర్బన్ తహశీల్దార్ శైలజ, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ఐటీడీఏ పీవోగా ప్రతీక్ జైన్



**కొత్తగూడెం, జూలై 14 – ప్రభాతవార్త:**
భద్రాచలం ఐటీడీఏ పీవోగా విధులు నిర్వహిస్తున్న గౌతమ్ పోట్రును బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన స్ధానంలో కొత్తగా ఐటీడీఏ పీవోగా ప్రతీక్‌జైన్‌ను నియమిస్తున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# ఈఎంఆర్ఐ సంస్థలో ఉద్యోగ నియామకాలు

**కొత్తగూడెం టౌన్, జూలై 14 – ప్రభాతవార్త:**
ఈఎంఆర్ఐ సంస్థలో ఉద్యోగ నియామకాలు కోసం ఈ నెల 16వ తేదీన క్యాప్టెన్ (డ్రైవర్) ఉద్యోగాల కోసం ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి జిల్లాల ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను, ఒక జిరాక్సు సెట్‌ను వెంట తీసుకొని ఇంటర్వ్యూకు హాజరుకావాలని, తప్పనిసరిగా పదవ తరగతి పాసై ఉండాలని, ఎత్తు 5.4 అంగుళాలు ఉండాలని, 22 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వారు ఎల్ఎంవీ బ్యాడ్జ్ కలిగి ఉండాలన్నారు. కనీసం లైసెన్సుపై 3 సంవత్సరాల అనుభవం ఉండాలని, పనిచేసే ప్రదేశం ఉమ్మడిఖమ్మం జిల్లాలో ఉదయం 10 నుంచి మద్యాహ్నం 3 గంటల వరకు ఇంటర్వ్యూలు జరుగుతాయని, రామవరంలోని ఎంసీహెచ్‌లో ఈ ఇంటర్వ్యూలు జరుగుతాయని చెప్పారు. మరింత సమాచారం కోసం 9121003246 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

# జూనియర్ కళాశాలను సందర్శించిన డీఐవో సులోచన రాణి



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్‌మీడియట్ విద్యార్థికారిణి డీ.సులోచనరాణి శుక్రవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంటర్‌మీడియట్ మొదటి సంవత్సరం అడ్మిషన్‌ల గురించి గ్రూప్ వారీగా జాయిన్ అయిన విద్యార్థుల సంఖ్యను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇంటర్‌మీడియట్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్‌ల సంఖ్య మరింత పెంచేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్, అధ్యాపకులను ఆదేశించారు. ఇప్పటి వరకు జరిగిన అడ్మిషన్‌ల పట్ల ఆమె సంతృప్తిని వ్యక్తం చేశారు. కళాశాలలోని విద్యార్థులకు అందాల్సిన విద్య, సదుపాయాలపై తగు సూచనలు, సలహాలను అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎల్.వెంకటేశ్వర్లు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా పరిశీలన, నూతన ఓటర్ల నమోదు, తొలగింపు ఇంటింటి సర్వే ప్రక్రియ పూర్తి

## - జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్




**కొత్తగూడెం, జూలై 14 – ప్రభాతవార్త:**
ఓటరు జాబితా పరిశీలన, నూతన ఓటర్లు నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపు ప్రక్రియలో భాగంగా చేపట్టిన ఇంటింటి సర్వే ప్రక్రియ పూర్తైనట్లు జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ అనుదీప్ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొన్నారు. అనంతరం రిటర్నింగ్ అధికారులు, నియోజకవర్గ కేంద్రాల తహసీల్దార్లతో ఇంటింటి సర్వే నిర్వహణ, రెండు ఫోటోలు ఒకేలా ఉన్నవి తొలగింపు, ఒకే ఇంట్లో ఆరు ఓటర్లు కంటే ఎక్కువ ఉన్నవి, ఫారం 8 ద్వారా మార్పుల్ము, చేరునవలు చేయుట, నమూనా ఓటింగ్ నిర్వహణ, పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు, గత సంవత్సరం జనవరి 5 నుంచి ఈ ఏడాది జనవరి 5 మధ్యలో తొలగించిన ఓటర్లు తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. 5.1.2022 నరుంచి 5.2.2023 మధ్య కాలంలో తొలగించిన ఓటరు జాబితా విచారణ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఇంటింటి సర్వేలో భాగంగా జిల్లాలోని 3,69,685 గృహాల విచారణ ప్రక్రియ పూర్తి అయిందని, అట్టి విచారణలో 6571 మంది నూతన ఓటర్లుగా నమోదు కావడానికి అర్హులున్నట్లు గుర్తించినట్లు చెప్పారు. గుర్తించి వ్యక్తులకు ఓటు హక్కు కల్పించేందుకు ఫారం 6 ద్వారా నమోదు ప్రక్రియ చేపట్టినట్లు ఆయన వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో ఇల్లెందు, భద్రాచలం నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు శివాజీ, రత్నకల్యాణి, మణుగూరు, ఇల్లెందు, అశ్వారావుపేట, భద్రాచలం నియోజకవర్గ కేంద్రాల తహసీల్దార్లు నాగరాజు, కృష్ణవేణి, విల్సన్, రామకృష్ణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సురేషనకుమార్, నవీన్‌కుమార్‌లు పాల్గొన్నారు.

వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
ఖమ్మం జిల్లా
ఖమ్మం సిటీ బ్యూరో, క్రైం, కలెక్టరేట్, వైద్య విభాగం, అగ్రికల్చర్, కల్చరల్, రఘునాధపాలెం, కొణిజర్ల
సంప్రదించాల్సిన చిరునామా
జె.వెంకటరత్నం రీజినల్ మేనేజర్ సెల్ : 8008003364
ఇ.వెంకటనర్సయ్య చీఫ్ బ్యూరో సెల్ : 90591 02555